మీ ఆత్మీయులలో...స్నేహితులలో... సన్నిహితులలో... ఎవరికైనా... ఎలాంటి శుభ సందర్భమైనా
మీ హృదయపూర్వక శుభాకాంక్షలు...
విజయభాను ద్వారా అందించండి!
విజయభాను
9-3-17, PITHAPURAM COLONY , VISAKHAPATNAM-530 003
❖ Phone : 2564353, Fax : 0891-2569004

విజయభాను

Star Facilities with Economic Price @999/-
Hotel VB Grand
Centrally located with good hospitality
9-3-17, Beside NH-5, Opp. Automotive Manufacturers, Pithapuram Colony, Visakhapatnam-3 ✆ : 07680-995759, 0891-2750555

విశాఖపట్నం, బుధవారం 19-08-2020 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 43 సంచిక : 296 పేజీలు : 8 వెల : 1 రూపాయి

ఉభయ గోదావరి జిల్లాల్లో
సీఎం జగన్ ఏరియల్ సర్వే

కాకినాడ : వరద బాధితులకు మానవతా ధృక్పదంతో అన్ని సహాయక చర్యలు అందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి ఉభయ గోదావరి జిల్లాలలో వరద ముంపు ప్రాంతాల పరిశీలనలో భాగంగా మంగళవారం మధ్యాహ్నం మధురపూడి విమానాశ్రయానికి వచ్చారు. ఈ సందర్భంగా విమానాశ్రయంలో డిప్యూటీ సియం, హోమ్ శాఖా మంత్రి మేకతోటి సుచరిత, సమాచార శాఖ మంత్రి పేర్ని వెంకటరామయ్య, రాజమహేంద్రవరం ఎం.పి., మార్గాని భరత్ కుమార్, జిల్లా కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి, ఎస్.పి. అద్నాన్ నయీమ్ అస్మి, కాపు కార్పొరేషన్ ఛైర్మన్, రాజానగరం శాసన సభ్యులు జక్కంపూడి రాజా, డిసిసిబి ఛైర్మన్ అనంత ఉదయ్ భాస్కర్, రాజమహేంద్రవరం మున్సిపల్ కమీషనర్ అభిషిక్త్ కిషోర్, సబ్ కలెక్టర్ అనుపమా అంజలీలతో కొద్ది సేపు మాట్లాడారు. వరద బాధితులను ఆదుకోవడంలో ఆర్థికంగా ఎటువంటి ఇబ్బందులు లేవని, పూర్తి సహాయ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఇప్పటికే బోట్లు, లాంచీల ద్వారా ముంపు బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించే ప్రక్రియ ప్రారంభమైందని, అవసరమైతే మరిన్ని బోట్లు, లాంచీలు సిద్ధం చేసుకోవాలని ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. వరద ముంపు తగ్గిన తరువాత పారిశుధ్య పనులకు ప్రాధాన్యతని వ్వాలన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. ముంపు ప్రాంతాల్లో ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక హెల్త్ క్యాంపులు సిద్ధం చేయాలన్నారు. ముంపు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు

తరువాయి 2లో..

ముంపు బాధితుల పట్ల మానవత్వంతో
ఉదారంగా వ్యవహరించాలి

బాధితుల కుటుంబాలకు ఒక్కొంటికి రూ.2 వేల చొప్పున సహాయం

వరద పరిస్థితులపై సీఎం జగన్ వీడియో కాన్ఫరెన్స్

అమరావతి : గోదావరి వరద పరిస్థితులపై ఉభయగోదావరి జిల్లాల కలెక్టర్లతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వరద పరిస్థితులపై కలెక్టర్లను అడిగి వివరాలు తెలుసుకున్నారు. "అధికారులంతా సహాయ పునరావాస కార్యక్రమాల్లో బిజీగా ఉన్నారు. నేను ఏరియల్ సర్వేకు వెళ్తున్నాను. నేను వెళ్తున్నాను కాబట్టి మీరు సహాయ పునరావాస కార్యక్రమాలను వదిలిరావాల్సిన అవసరంలేదు. అందుకే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షిస్తున్నానని' సీఎం జగన్ తెలిపారు.

ముంపు బాధితుల కుటుంబాలకు ఒక్కొంటికి రూ.2 వేల చొప్పున సహాయం అందించాలని సీఎం ఆదేశించారు. ముంపు బాధితుల పట్ల మానవత్వంతో, ఉదారంగా వ్యవహరించాలని ఆయన కోరారు. మన ఇంట్లో సమస్యగానే భావించి వారికి అండగా నిలవాలని పేర్కొన్నారు. ఖర్చు విషయంలో వెనుకాడ వద్దని సీఎం స్పష్టం చేశారు. "వరద సహాయ కార్యక్రమాల్లో ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయండి. వారు ఇస్తున్న క్షేత్రస్థాయి సమాచారంపై వెంటనే చర్యలు తీసుకోవాలి.

వారు ఇచ్చే సమాచారం తీసుకోవడంపై ఒక అధికారిని కూడా పెట్టండి. క్షేత్రస్థాయిలో వారు గమనించిన అంశాలను వెంటనే పరిష్కరించండి. ఈ రాత్రికి 17 లక్షల క్యూసెక్కులకు, రేపు ఉదయానికి 12 లక్షల క్యూసెక్కులకు, ఎల్లుండికి 8 లక్షల క్యూసెక్కులకు వరద తగ్గుతుందన్న సమాచారం వస్తోంది. వరద తగ్గుముఖం పట్టగానే 10 రోజుల్లో పంట నష్టం అంచనాలు పంపించాలి. ఎన్యుమరేషన్ 10 రోజుల్లోగా చేయాలి.

విద్యుత్, కమ్యూనికేషన్ వ్యవస్థలను వీలైనంత త్వరగా పునరుద్ధరించాలని" సీఎం వైఎస్ జగన్ ఆదేశించారు.

విషమంగానే ప్రణబ్ ఆరోగ్య పరిస్థితి

దిల్లీ : మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ ఆరోగ్య పరిస్థితి ఇంకా విషమంగానే ఉందని ఆయన చికిత్స పొందుతున్న దిల్లీలోని ఆర్మీ ఆస్పతి వైద్యులు తెలిపారు. ఆయన ఆరోగ్య పరిస్థితిలో ఎలాంటి మార్పు లేదని తాజా బులెటిన్‌లో వెల్లడించారు. వెంటిలేటర్‌పై చికిత్స అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రణబ్ ఆరోగ్య పరిస్థితిని నిపుణుల బృందం నిశితంగా పర్యవేక్షిస్తోందని ఆసుపత్రి వర్గాలు తెలిపాయి.

మెదడులో రక్తం గడ్డకట్టడంతో ప్రణబ్‌కు ఈనెల 10వ తేదీన శస్త్రచికిత్స

తరువాయి 2లో..

టీమ్ ఇండియా పరుగుల వీరుడు
రోహిత్‌శర్మ మరో ఘనత

ప్రతిష్ఠాత్మక రాజీవ్ ఖేల్‌రత్న పురస్కారానికి ఎంపికైన నాలుగో క్రికెటర్‌గా రికార్డు

వార్త 8లో...

ఏపీలో 3 లక్షలు దాటిన కరోనా కేసులు

అమరావతి : ఏపీలో కరోనా కేసుల సంఖ్య రోజు రోజుకూ పెరిగిపోతోంది. తాజాగా మొత్తం కేసుల సంఖ్య 3 లక్షలు దాటేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం బులిటెన్ విడుదల చేసింది. గత 24 గంటల్లో రాష్ట్ర వ్యాప్తంగా 9,652 కేసులు నమోదు కాగా..మొత్తం కేసుల సంఖ్య 3,06,261కి చేరింది. తాజాగా

వార్త 8లో...

వరద పరిస్థితులపై సీఎం జగన్మోహన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్

- కాకినాడ నుంచి హాజరైన డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్

కాకినాడ : గోదావరి వరద పరిస్థితులపై ఉభయగోదావరి జిల్లాల కలెక్టర్లతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వరద పరిస్థితులపై కలెక్టర్లను అడిగి వివరాలు తెలుసుకున్నారు. "అధికారులంతా సహాయ పునరావాస కార్యక్రమాల్లో బిజీగా ఉన్నారు. నేను ఏరియల్ సర్వేకు వెళ్తున్నాను. నేను వెళ్తున్నాను కాబట్టి మీరు సహాయ పునరావాస కార్యక్రమాలను వదిలిరావాల్సిన అవసరంలేదు. అందుకే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షిస్తున్నానని' సీఎం జగన్ తెలిపారు. మంగళవారం ఉదయం జరిగిన ఈ సమీక్షకు కాకినాడ నుంచి ఉపముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్, బిసి సంక్షేమ శాఖ మంత్రి సీహెచ్ వేణుగోపాల్, జిల్లా కలెక్టర్ మురళీధర్ రెడ్డి, ఇతర అధికారులు, ఎమ్మెల్యేలు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం జగన్

తరువాయి 2లో..

ఎన్నికల కమిషనర్ అశోక్ లావాసా రాజీనామా

దిల్లీ: కేంద్ర ఎన్నికల కమిషనర్ అశోక్ లావాసా తన పదవికి రాజీనామా చేశారు. ఏసియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు (ఏడీబీ) ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టనుండటంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. సెప్టెంబర్‌లో ఆయన ఏడీబీలో బాధ్యతలు చేపట్టాల్సి ఉండటంతో తనను ఆగస్టు 31లోగా రిలీవ్ చేయాలని కోరుతూ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌కు తన రాజీనామా లేఖను పంపినట్టు తెలుస్తోంది. కేంద్ర ఎన్నికల సంఘంలో లావాసా ఇంకా రెండేళ్ల పాటు పనిచేయాల్సి ఉంది.

ప్రస్తుత ఎన్నికల ప్రధాన అధికారి (సీఈసీ) సునీల్

తరువాయి 2లో..

సెప్టెంబర్ మొదటివారం నుంచి పర్యాటక ప్రాంతాల్లో
సందర్శకులకు అనుమతినిస్తాం

పర్యాటక శాఖ మంత్రి అవంతి శ్రీనివాస్

సచివాలయం: కరోనా కారణంగా పర్యాటక ప్రాంతాలన్నీ బోసిపోయాయి. అయితే సెప్టెంబర్ మొదటివారం నుంచి పర్యాటక ప్రాంతాల్లో సందర్శకులకు అనుమతినిస్తామని పర్యాటక శాఖ మంత్రి అవంతి శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం సచివాలయంలో ఆయన మాట్లాడుతూ, ఈ నెల 20న పర్యాటక రంగ నూతన పాలసీని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రారంభిస్తారని చెప్పారు. త్వరలో సింహాచల దేవస్థానంలో 'ప్రసాద్' పథకం పనులకు

తరువాయి 2లో..

Star Facilities with Economic Price @999/-
Centrally located with good hospitality
• 32 " LED TV with USB drive
• E-Safe Locker
• Coffee / Tea Maker
• WIFI Internet
• 24 Hrs running hot/cold water
• Lift facility
• Standby Generator
• Complimentary Mineral Water Bottle
Hotel VB Grand
9-3-17, Beside NH-5, Opp. Automotive Manufacturers, Pithapuram Colony, Visakhapatnam-3
Cell : 07680-995759, 0891-2750555

కంటైన్మెంట్ జోన్లలో పర్యటించిన కలెక్టర్, ఎస్పీ

శ్రీకాకుళం : శ్రీకాకుళం నగరంలో కంటైన్మెంట్ జోన్లలో జిల్లా కలెక్టర్ జె నివాస్, పోలీసు సూపరింటెండెంట్ అమిత్ బర్దార్ మంగళవారం పర్యటించారు. మంగువారితోట, దమ్మల వీధి, గూనపాలెం, మండలవీధి, హయత్ నగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ఈ ప్రాంతాల్లో ముఖ్యంగా మురికి వాడలలో పరిస్థితులను సమీక్షించారు. దమ్మల వీధి వాటర్ ట్యాంకు పైకి జిల్లా కలెక్టర్, ఎస్.పి వెళ్ళి అచ్చట నుండి ఆ ప్రాంత భౌగోళిక స్థితిగతులను పరిశీలించారు. మంగువారితోట, దమ్మల వీధి, మండల వీధి తదితర ప్రాంతాల్లో అధికంగా పరీక్షలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. దమ్మల వీధి, మంగువారి తోట, మండల వీధి తదితర ప్రాంతాల్లో ఇరుకైన ప్రాంతాలు ఉన్నందున కరోనా పరీక్షలు ఆ ప్రాంత వాసులు అందిరికి నిర్వహించాలన్నారు. ఇరుకైన ప్రాంతాల నుండి కేసులు ఎక్కువగా నమోదు కావడం గమనిస్తున్నామని కలెక్టర్ అన్నారు. ఆయా ప్రాంతాల్లో అవసరమైతే మోబైల్ బండ్లపై కాయగూరలు, తాగు నీరు సరఫరా చేయాలని సూచించారు. ఇటీవల నిర్వహించిన 21 రోజుల లాక్ డౌన్ తరువాత సడలింపు ఇవ్వడం జరిగిందని, ప్రజలు ఎవరూ దుర్వినియోగం చేయకూడదని అన్నారు. పరిస్థితులను గమనిస్తున్నామని ఆన చెప్పారు. వైరస్ వ్యాప్తి కాకుండా ప్రతి ఒక్కరూ సహకరంచాలని కోరారు. ప్రతి ఒక్కరూ భౌతిక దూరాన్ని పాటిస్తూ వైరస్ వ్యాప్తి కాకుండా చర్యలు చేపట్టాలని కోరారు. అధిక రద్దీ జరిగిన ప్రాంతాల్లో వైరస్ వ్యాప్తి చెందుతుందని చెప్పారు. వరలక్ష్మి వ్రతం సందర్భంగా మార్కెట్లలో రద్దీ పెరిగినది ఆయన పేర్కొంటూ వ్రతం తరువాత వారం జరిపిన పరీక్షలలో కోవిడ్ పాజిటివ్ ఎక్కువగా వచ్చాయని తెలిపారు. శ్రీకాకుళంలో పరీక్షలు అధికం చేయుటకు చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు వినాయక మండపాలకు అనుమతి లేదు: వినాయక చవితిని ప్రతి ఒక్కరూ ఇంటిలోనే చేసుకోవాలని కలెక్టర్ అన్నారు. వినాయక చవితి వేడకలలో భాగంగా వీధులు, బజార్లలో వినాయక మండపాలకు అనుమతి లేదని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. మండపాలను ఏర్పాటు చేయారాదని అన్నారు. నిబంధనలు ఉల్లంఘించి ఎవరైనా ఏర్పాటు మండపాలు ఏర్పాటు చేసినా, నవరాత్రులు నిర్వహించినా క్రిమినల్ చర్యలు చేపడతామని ఆయన తెలిపారు. చవితిని పండగను ఇంట్లోనే నిర్వహించుకుని కుటంబం యావత్తు క్షేమంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి ఎం.వి.రమణ, మున్సిపల్ ఆరోగ్య అధికారి ఎం.వెంకట్రావు, తహశీల్దారు దిలీప్ చక్రవర్తి సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

బీసీ గురుకులాల్లో 5వ తరగతి ప్రవేశాలు

శ్రీకాకుళం : మహాత్మ జ్యోతిబాపూలే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయాలలో 5వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు బి.సి సంక్షేమ గురుకుల పాఠశాలల జిల్లా కన్వీనర్ మరియు అంపోలు (శాస్త్రులు పేట) మహాత్మ జ్యోతిబాపూలే బి.సి సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ జల్లు లక్ష్మణ మూర్తి తెలిపారు. ఈ మేరకు మంగళ వారం ఒక ప్రకటన విడుదల చేస్తూ మహాత్మ జ్యోతిబాపూలే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయాలలో 2020-21 విద్యా సంవత్సరానికి లాటరీ పద్ధతి ద్వారా 5 వ తరగతి (ఇంగ్లీష్ మాధ్యమం) లో ప్రవేశమునకు బాలబాలికల నుండి దరఖాస్తులు ఆహ్వాని స్తున్నట్లు వివరించారు. అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులను ఈ నెల 19వ తేదీ నుండి సెప్టెంబరు 5వ తేదీ వరకు ఆన్ లైన్ లో http:apgpcet.apcfss.in/MJPAP-BCWR/ వెబ్ సైట్ ద్వారా సమర్పించాలని తెలిపారు. అంపోలు నరసన్నపేట, సంత బొమ్మాళి గురుకులాల్లో బాలురకు., టెక్కలి, శ్రీకాకుళం, పలాస, ఆమదాలవలస, పాతపట్నం గురుకులాల్లో బాలికలకు ప్రవేశాలు జరుతాయని చెప్పారు.

నాన్న ఇంకా వెంటిలేటర్‌పైనే ఉన్నారు : ఎస్పీ చరణ్

చెన్నై: ప్రముఖ గాయకుడు, తన తండ్రి ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం ఇంకా వెంటిలేటర్‌పైనే ఉన్నారని ఆయన తనయుడు ఎస్పీ చరణ్ తెలిపారు. కరోనాతో పోరాడుతూ చెన్నై ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఎస్పీబీ తాజా ఆరోగ్య పరిస్థితిపై ఆయన వీడియో సందేశాన్ని అభిమానులతో పంచుకున్నారు. వెంటిలేటర్ తొలగించారని వస్తున్న వార్తల్లో నిజం లేదన్నారు. ఆ రోజు రావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

'ఒత్తిడి చేస్తే కాలేజీల గుర్తింపు రద్దు చేస్తాం'

అమరావతి : స్టడీ మెటీరియల్స్, యూనిఫారాలు కొనుగోలు చేయాలంటూ విద్యార్థులు, తల్లిదండ్రులపై ఒత్తిడి తెస్తున్న ప్రైవేట్ ఇంటర్ కాలేజీ యాజమాన్యాలపై ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియెట్ బోర్డు సెక్రటరీ రామకృష్ణ తీవ్రంగా మండిపడ్డారు. ఒత్తిడి చేస్తున్నట్లు విద్యార్థులు,లేదా తల్లిదండ్రుల నుంచి ఎలాంటి ఫిర్యాదు వచ్చినా ఆ కాలేజీ గుర్తింపును రద్దు చేస్తామని హెచ్చరించారు. మొయిల్ ద్వారా లేదా వాట్సప్ ద్వారా ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఒత్తిడి చేసే కాలేజీలపై ourbiep@gmail.comకు ఈమెయిల్ ద్వారా, 9393282578 నంబర్‌కు వాట్సాప్ ద్వారా ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి చేశారు.

కాగా, కోవిడ్ - 19 నేపథ్యంలో విద్యాసంవత్సరంలో కాలేజీల్లో బోధన సాగించే పరిస్థితి లేకపోవడం, తరగతుల నిర్వహణ ఆలస్యం కానుండడంతో ఇంటర్మీడియెట్ బోర్డు సిలబస్‌ను 30 శాతం మేర కుదించింది. ఈ మేరకు ఆయా సబ్జెక్టులకు సంబంధించి కుదించిన సిలబస్ సమాచారాన్ని బోర్డు వెబ్‌సైట్లో పొందుపరిచింది. సైన్స్, ఆర్ట్స్ సబ్జెక్టులకు సంబంధించి బోధనాంశాలు ఏవి కుదింపు అంశాలు ఏవో వివరిస్తూ పాఠ్యాంశాల వారీగా వివరాలను అధికారిక వెబ్‌సైట్‌లో పెట్టింది.

భవన నిర్మాణ కార్మికుల పై ప్రభుత్వం వివక్షత

మంత్రి అవంతి శ్రీనివాస్ ఇంటి ముందు నిరసన

విశాఖపట్నం : రాష్ట్ర వ్యాప్తంగా భవన నిర్మాణ కార్మిక సంఘాల ఐక్య వేదిక పిలుపుమేరకు ఈరోజు సీతమ్మధార జంక్షన్ అల్లూరి సీతారామ రాజు విగ్రహం వద్ద నిరసన తెలియజేసి మంత్రి అవంతి శ్రీనివాస్ ఇల్లు ముట్టడి కార్యక్రమం నిర్వహించారు .మంత్రిగారు లేకపోవడంతో కార్మిక సంఘాల నాయకులు మంత్రి పీఏ కు వినతి పత్రం అందజేశారు .అనంతరం సీతమ్మధార జంక్షన్లో జరిగిన సభలో భవన నిర్మాణ కార్మిక సంఘం ఏ ఐ టీ యు సీ రాష్ట్ర అధ్యక్షులు పడాల రమణ మాట్లాడుతూ కరోనా కారణం గా ఉపాధి లేక అర్ధ ఆకలి తో జీవనం సాగిస్తున్న కార్మికులు 10, 000 వేలు ఇవ్వాలి. సంక్షేమ బోర్డు లో ఇప్పటి కే పెండింగ్ లో ఉన్న క్లెయిమ్ ను పరిష్కారం చేసి .. కార్మిక సంక్షేమ చట్టం 1996 ను పటిష్టం గా అములు చెయ్యాలి అని డిమాండ్ చేశారు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రంలో 50 లక్షల మంది భవన నిర్మాణ మరియు ఇతర నిర్మాణ కార్మికుల ఉపాధి కి భంగం వాటిల్లింది .నూతన పాలసీ ప్రవేశపెట్టి ఐదు నెలల వరకు కాలయాపన చేసి సృష్టించడం వల్ల నిర్మాణ రంగం కుదేలు పనులు లేక ,పూట గడవక అప్పుల బాధతో రాష్ట్రంలో 45 మంది భవన నిర్మాణ కార్మికులు ఆత్మహత్యలు చేసుకుని మరణించడం జరిగింది .అయినా ఇప్పటి వరకు ఇసుక సమస్య నన్ను వెంటాడుతూనే ఉంది .దీంతో కరోనా వైరస్ ప్రపంచాన్ని కబళించిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మార్చి నెల నుండి పూర్తిగా లాక్ డౌన్ విధించి నాలుగు నెలలు పనులు లేకపోవడం వల్ల భవన నిర్మాణ కార్మికుల జీవన పరిస్థితులు "మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్టు "ఆగమ్యగోచరంగా మారిపోయాయి .అటు ఇసుక కొరత -ఇటు కరోనా వల్ల ఆర్థికంగా చితికిపోయిన భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలను సంక్షేమ బోర్డు ద్వారా ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్నిసార్లు విన్నవించినా చెవికెక్కడం లేదని ,రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులు ఆర్టికల్ 14,19,21ని రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉల్లంఘించినాది అన్నారు. , ఐ ఫ్ టీ యూ రాష్ట్ర కార్యదర్శి ఏం.వెంకటేశ్వర్లు. మాట్లాడు తూ.. అలాగే 1996భవన నిర్మాణ కార్మికులు సంక్షేమ చట్టం సెక్షన్ - 22.పేరు తో వాసులు చేసిన సెస్ డబ్బులు ను ప్రభుత్వం అవసరాలు కు వాడుకొని కార్మికులు కు అన్యాయం చేస్తున్నారు లాక్ డాన్ సందర్భంగా కేంద్రం కార్మిక శాఖ జీ ఓ ప్రకారం కార్మికులు కు బోర్డు ఆర్థిక సహాయం అందించాలని ఆదేశాలు ను జగన్ ప్రభుత్వం పక్కన పెట్టింది అన్నారు నిత్యం సంక్షేమ ప్రభుత్వం అని గొప్పలు చెబుతున్న మన సీఎం కీ భవన నిర్మాణం కార్మికులు కనబడక పోవడం సిగ్గు చేటున్నారు... సీఐటీయూ నగర అధ్యక్షులు. D. శ్రీనివాస్. మాట్లాడు తు ఇప్పటి కె అనేక పద్ధతి లో ప్రభుత్వం దృష్టిలో సమస్య లును తీసుకొని వెళ్లిన ఫలితం లేదు .. గత అనేక సంవత్సరాలనుండి బోర్డు నుండి కార్మికులు కు అములు అవుతున్న సంక్షేమ పథకాలు ను ఈ ప్రభుత్వం ఎత్తివేసింది అని రాన్నున్న రోజు లులో బోర్డు లో ఉన్న నిధులు ను సొవ్వా చేసి సంక్షేమ బోర్డు ను తిప్పి . ఇవ్వని పథకాలు పేర్లు చెప్పి కార్మికులు ను లేబర్ ఆఫీస్ లు చుట్టూ తిప్పుతూ భవన నిర్మాణం కార్మికులు ను జగన్ మోసం చేస్తున్నారు అన్నారు.. ఈ కార్యక్రమం లో ఏఐటీయూసీ. సీఐటీయూ. Iftu. Aicctu నాయకులు... k. గురునాద్ రావు.. v.కృష్ణ రావు పొన్నాడ సాయి.. పిల్లి వీరరాజు. %.ా%. మూర్తి.. పాపినాయుడు. సింహాచలం ఈశ్వర్ రావు పాలుగొన్నారు

కేంద్ర బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ

ఆగస్టు 20న సచివాలయాల వద్ద నిరసనలను జయప్రదం చేయండి

విశాఖపట్నం :మోడీ నేతృత్వంలోని కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఆగస్టు 20న సచివాలయాల వద్ద జరుగు నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలని సిపిఎం విశాఖ జిల్లా కమిటీ ప్రజలకు విజ్ఞప్తి చేస్తోంది. కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రస్తుత కరోనా కష్టకాలంలో ప్రజలను ఆదుకోవడంలో పూర్తిగా విఫలమైంది. ప్రజలను ఆదుకోవల్సిన ప్రభుత్వం దొరికిందే తడువుగా దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు అమ్మే పనిలో నిమగ్నమైంది. ప్రజల ప్రాణాలను గాల్లోకి నెట్టిసి కళ్లబొల్లు మాటలతో ప్రజలను మోసం చేస్తున్నది. ఈ కష్టకాలంలో ప్రజలందరికీ ఆరునెలలు పాటు నెలకి రూ. 7,500/-లు, ప్రతి మనిషికి 10 కేజీల బియ్యం, ఆహార వస్తువులు ఇచ్చి ఆదుకోవాలని, ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులకు పెంచి, పట్టణ ప్రాంతాలకు వర్తింపజేయాలని, కరోనా రోగులకు మెరుగైన వైద్యం, నాణ్యమైన ఆహారం అందించాలని, కార్పొరేట్ హాస్పటల్స్ దోపిడీని అరికట్టాలని, కార్మిక చట్టాల రద్దు, ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణ విధానాలను విడనాడాలని, రైతాంగానికి హానీచేసే 3 ఆర్డినెన్స్‌లను రద్దు చేయాలని సిపిఎం డిమాండ్ చేస్తోంది.

కరోనా సమయంలో మోడీ ప్రభుత్వం ప్రజలు, కార్మికులు, రైతులు హక్కులపై చేస్తున్న దాడిని, దేశ సర్వ సంపదలు విదేశాలకు అప్పజెప్పి దేశ ద్రోహానికి తలపడుతున్న దుష్ట పన్నాగాన్ని తిప్పికొట్టాడానికి ప్రజలందరూ సన్నిద్ధం కావాలని సిపిఎం కోరుతోంది.

మొదటి పేజీ తరువాయి

ఉభయ గోదావరి జిల్లాల్లో

సీఎం జగన్ ఏరియల్ సర్వే

తరలించడంతో పాటు పశువులను కూడా సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. జిల్లా కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని ముంపు ప్రాంతాలను ముఖ్యమంత్రి పరిశీలించారన్నారు. సహాయక చర్యలు ముమ్మరం చేసి, బాధితులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా, అన్ని సహాయక చర్యలు చేపడుతున్నట్లు కలక్టర్ ముఖ్యమంత్రికి వివరించారు.

ఎన్నికల కమిషనర్ అశోక్ లావాసా రాజీనామా

అరోడా పదవీ విరమణ 2021 ఏప్రిల్‌లో చేయాల్సి ఉండగా.. తదుపరి సీఈసీగా లావాసాకే అవకాశాలు ఉన్నాయి. అయినప్పటికీ ఆయన ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. లావాసా పదవీ కాలం అక్టోబర్ 2022 వరకు ఉంది. ఏడీబీ ఉపాధ్యక్షుడిగా లావాసా నియమకంపై జులై 15న బ్యాంకు ప్రకటించింది. ప్రస్తుతం ఏడీబీ వైస్ ఛైర్మన్‌గా ఉన్న దివాకర్ గుప్తా పదవీ కాలం ఈ నెల 31తో ముగియనుంది.

విషమంగానే ప్రణబ్ ఆరోగ్య పరిస్థితి

చేసిన విషయం తెలిసిందే. ఆ సమయంలో జరిపిన వైద్య పరీక్షల్లో ఆయనకు కరోనా ఉన్నట్లు తేలింది.

ఏపీలో 3 లక్షలు దాటిన కరోనా కేసులు

కరోనా మహమ్మారి కారణంగా 88 మంది మృత్యువాత పడ్డారు. దీంతో ఇప్పటి వరకు ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 2,820కి చేరింది. మరోవైపు 2,18,311 మంది కరోనా నుంచి కోలుకొని డిశ్చార్జి అయినట్లు ప్రభుత్వం వెల్లడించింది. ప్రస్తుతం రాష్ట్రంలో 85,130 యాక్టివ్ కేసులు ఉన్నట్లు తెలిపింది. గత 24 గంటల్లో 56,090 మందికి కరోనా పరీక్షలు నిర్వహించగా.. ఇప్పటి వరకు 28.61 మందికి నిర్ధారణ పరీక్షలు నిర్వహించామని పేర్కొంది.

మొదటివారం నుంచి పర్యాటక ప్రాంతాల్లో సందర్శకులకు అనుమతినిస్తాం

శంకుస్థాపన చేయనున్నట్లు వెల్లడించారు. కొండపల్లి ఫోర్ట్, బాపు మ్యూజియంలను సీఎం జగన్ ప్రారంభిస్తారు పేర్కొన్నారు. తొట్లకొండలో బుద్ధుని మ్యూజియం, మెడిటేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. జాతీయస్థాయిలో పతకాలు సాధించిన క్రీడాకారులకు వైఎస్ఆర్ క్రీడా పురస్కారాలు అందజేస్తామన్నారు. పీపీఈ పద్ధతిలో రాష్ట్రంలో మూడు ఇంటర్నేషనల్ స్టేడియం లను ఏర్పాటు చేస్తామని అవంతి తెలిపారు.

వరద పరిస్థితులపై సీఎం జగన్మోహన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్

మాట్లాడుతూ ముంపు బాధితుల కుటుంబాలకు ఒక్కొంటికి రూ.2 వేల చొప్పున సహాయం అందించాలని ఆదేశించారు. ముంపు బాధితుల పట్ల మానవత్వంతో, ఉదారంగా వ్యవహరించాలని ఆయన కోరారు. మన ఇంట్లో సమస్యగానే భావించి వారికి అండగా నిలవాలని పేర్కొన్నారు. ఖర్చు విషయంలో వెనుకాడ వద్దని సీఎం స్పష్టం చేశారు.

"వరద సహాయ కార్యక్రమాల్లో ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయండి. వారు ఇస్తున్న క్షేత్రస్థాయి సమాచారంపై వెంటనే చర్యలు తీసుకోవాలి. వారు ఇచ్చే సమాచారం తీసుకోవడంపై ఒక అధికారిని కూడా పెట్టండి. క్షేత్రస్థాయిలో వారు గమనించిన అంశాలను వెంటనే పరిష్కరించండి. ఈ రాత్రికి 17 లక్షల క్యూసెక్కులకు, రేపు ఉదయానికి 12 లక్షల క్యూసెక్కులకు, ఎల్లుండికి 8 లక్షల క్యూసెక్కులకు వరద తగ్గుతుందన్న సమాచారం వస్తోంది. వరద తగ్గుముఖం పట్టగానే 10 రోజుల్లో పంట నష్టం అంచనాలు పంపించాలి. ఎన్యుమరేషన్ 10 రోజుల్లోగా చేయాలి. విద్యుత్, కమ్యూనికేషన్ వ్యవస్థలను వీలైనంత త్వరగా పునరుద్ధరించాలని" సీఎం వైఎస్ జగన్ ఆదేశించారు.

కరోనా వ్యాక్సిన్ ఒప్పందం దిశగా తొలి అడుగు

ఐదు ఫార్మా సంస్థలతో కేంద్రం సంప్రదింపులు

దిల్లీ: కొవిడ్-19 వ్యాక్సిన్‌ను దేశవ్యాప్తంగా అందుబాటులోకి తెచ్చే కార్యక్రమానికి సంబంధించిన చర్యల దిశగా కేంద్ర ప్రభుత్వం తొలి అడుగు వేసింది. ఈ అంశానికి సంబంధించి మూడు రోజుల్లోగా రోడ్‌మ్యాప్‌ను సమర్పించాల్సిందిగా.. కేంద్రం ఐదు దేశీయ ఫార్మా కంపెనీలను ఆహ్వానించింది.

దేశ కరోనా వ్యాక్సిన్ విధానం గురించి చర్చించేందుకు సోమవారం నిపుణుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భారీఎత్తున కొవిడ్ వ్యాక్సిన్‌ను తయారుచేసేందుకు కావాల్సిన కనీస సమయం, ఆశిస్తున్న ధర తదితర వివరాలను తెలపాలంటూ క్లినికల్ ట్రయల్స్ నిర్వహిస్తున్న సీరం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా, భారత్ బయోటెక్, జైడస్ క్యాడిలాలతో పాటు.. బయోలాజికల్ ఈ, జెన్నోవాలను కోరారు. కాగా, ఈ విషయమై గురువారంలోగా సమగ్ర నివేదిక సమర్పించాల్సిందిగా ఆయా సంస్థల ప్రతినిధులకు ప్రభుత్వం సూచించింది.

కొవిడ్ వ్యాక్సిన్ ప్రయత్నాలు విజయవంతం అయిన వెంటనే అందుబాటులోకి తెచ్చేందుకు వీలుగా అమెరికా, బ్రిటన్ తదితర దేశాలు వ్యాక్సిన్ తయారీదారులతో ముందస్తు ఒప్పందాలు చేసుకుంటున్న సంగతి తెలిసిందే. కాగా, భారత్ ఇప్పటి వరకూ ఏ సంస్థతోనూ ఆ విధమైన ఒప్పందానికి రాలేదు. ఈ నేపథ్యంలో దేశీయంగా కరోనా వైరస్ వ్యాక్సిన్ తయారీదారును ఎంపిక చేసే బాధ్యతను.. నేషనల్ టెక్నికల్ ఎడ్వైజరీ గ్రూప్ ఆఫ్ ఇమ్యునైజేషన్ (ఎన్టీఏజీఐ)కి చెందిన స్టాండింగ్ టెక్నికల్ సబ్ కమిటీకి అప్పగించారు.

నేరగాళ్ల కు అడ్డాగా మారుతున్న మధురవాడ

పోలీసులకు సవాలు విసురుతున్న నేరగాళ్లు

పోలీసులమంటూ 20 లక్షలు దోపిడీ

మధురవాడ క్రికెట్ స్టేడియం సమీపంలో ఘటన

బ్రోకర్ పై అనుమానం వ్యక్తం

తాజాగా పరదేశీపాలెంలో మరో దొంగతనం

40 తులాల బంగారం, మూడు లక్షల నగదు చోరీ

నిందితుల కోసం ప్రతేక్య బృందాలు ఏర్పాటు

మధురవాడ : విశాఖలో మధురమైన ప్రకృతి సోయగాలతో ప్రసిద్ధ చెందిన ప్రాంతం మధురవాడ. నేడో రేపో పరిపాలన రాజధానికి బీజం పడే తరుణంలో నేరగాళ్లు కు అడ్డాగా మారుతుంది. నిత్యం ఏదో సంఘటనతో వార్త కథనాలలో దర్శనం ఇస్తుంది. తాజాగా మధురవాడ క్రికెట్ స్టేడియం సమీపంలో ఉన్న పీర్లస్ లే ఔట్ లో సోమవారం సాయంత్రం జరిగిన ఘటన తో మరోసారి మధురవాడ ప్రాంతం ఉలిక్కి పడింది. విశాఖ లోనే కీలక ప్రాంతమైన మధురవాడలో దోపిడీదారులు, దొంగలు చెలరేగిపోతున్నారు రెండు వేరు వేరు ఘటనలతో ప్రజల గుండెల్లో దడ పుట్టిస్తు అది,సోమవారాల్లో బీభత్సం సృష్టించారు. పీఎం పాలెం క్రికెట్ స్టేడియం సమీపంలో ఒక ఇంట్లో చొరబడి నకిలీ పోలీసుల ముసుగులో వ్యక్తిని బెదిరించి 20 లక్షలు రూపాయలు దోచుకొని పోయారు. మరో సంఘటనలో పరదేశి పాలెం దగ్గర క్రైస్తవ చర్చి ఫాదర్ ఇంట్లో దొంగలు దూరి 40 తులాల బంగారం, మూడు లక్షల రూపాయల నగదుతో దొంగలు పరారయ్యారు. ఈ రెండు నేర సంఘటనలపై పీఎంపాలెం పోలీసులు ప్రతేక్య బృందాలుతో గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.

మధురవాడలో సంచలనం సృష్టించిన దోపిడీ.... 20 లక్షలుతో ఉడాయించిన నకిలీ పోలీసులు ఆరిలోవ కి చెందిన ఇద్దరు వ్యక్తులు మధురవాడలో స్థలం కొనుగోలు వ్యవహారం విషయంలో కలిసి సోమవారం రాత్రి పీఎం పాలెం క్రికెట్ స్టేడియం సమీపంలో ఉన్న పీర్లస్ లే ఔట్ లో ఉంటున్న రియల్ ఎస్టేట్ బ్రోకర్ చంద్రశేఖర్ వద్దకు వెళ్లారు. స్థలం కొనుగోలు చేసే వ్యక్తి కోటేశ్వరరావు 20 లక్షల రూపాయలు అడ్వాన్స్ ఇవ్వడానికి నగదును కూడా వారితో పాటు తీసుకెళ్లారు. అయితే బ్రోకర్ చంద్రశేఖర్ తనకు ఆరోగ్యం బాగోలేదని ఇంటికి వెళ్లి మాతర్లు వేసుకొనివస్తానని చెప్పి కొంత సమయం తరువాత సంఘటన స్థలముకు చేరుకొన్నాడు. స్థలం కొనుగోలుపై మాట్లాడుతుండగా ఆకస్మాత్తుగా ఒక తెల్ల కారులో కొంతమంది వ్యక్తులు పోలీస్ సైరన్ మోగించుకుంటూ అక్కడకు చేరుకొన్నారు. అక్కడ ఉన్నవారిని భయపెడుతూ స్థలం కొనడానికి వచ్చిన వ్యక్తులు నుంచి 20 లక్షలు గుంజుకొని రియల్ ఎస్టేట్ బ్రోకర్ తో కలసి కారులో వచ్చిన దుండగులు అక్కడినుండి వేగంగా సినీ.. పక్కీలో ఉడాయించారు. వారిని వెంబడించిన ఫలితం లేక పోవడంతో కోటేశ్వరరావు పీఎంపాలెం పోలీసులను ఆశ్రయించారు. కేసు నమోదు చేసుకొన్నా పోలీసులు ప్రతేక్య బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు ముమ్మరంచేశారు. అలాగే సంఘటన స్థలానికి సమీపంలో వున్నా సీసీ టీవీ ఫ్యూటేజ ని పరిశీలిస్తున్నారు.

పరదేశిపాలెం చర్చి ఫాదర్ ఇంట్లో చోరీ...

మధురవాడ ఏరియా లో ఉన్న పరదేశిపాలెం దగ్గర చర్చి ప్రాంగణంలో నున్న ఫాదర్ ఇంట్లో దొంగలు దూరి సుమారు 40 తులాల బంగారం, మూడు లక్షల రూపాయల నగదుతో పరారయ్యారు. వారాంతంలో ఆదివారం అక్కడ చర్చివద్ద నున్న నివాస గృహాలకు తాళాలు వేసి రుషికొండ ప్రాంతంలో ఉన్న ఇంటికి వెళ్లారు.చర్చి ప్రాంతం నిర్మానుష్యంగా ఉండడంతో దొంగలు పథకం ప్రకారం ఇంటిలో ఎవ్వరు లేని సమయంలో ప్రధాన ద్వారం పై నుండి లోనికి చొరబడి ఇంట్లో ఉన్న 40 తులాల బంగారం, మూడు లక్షల రూపాయల నగదు దోచుకుని పరైనట్లు పీఎం పాలెం పోలీసులకు బాధితులు ఫిర్యాదు చేసారు. ఈ రెండు నేర సంఘటనలపై గాలింపు చర్యలు ముమ్మరం చేశామని ఏడీసీపీ వేణుగోపాల్ తెలిపారు.

ఆంధ్రా ఊటీలో ఆధార్ సేవలు

మన్యంలో తొలి ఆధార్ కేంద్రం ఏర్పాటు

అరకువేలి : మన్యంలోని అరకులోయ లో తొలి ఆధార్ కేంద్రం ఏర్పాటు చేశారు. అరకులోయ వాసులకు ఆధార్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. గిరిజన సంక్షేమశాఖ ప్రాజెక్టు మానిటరింగ్ యూనిట్ ఆధ్వర్యం లోస్థానిక రెంటల్ హౌసింగ్ కాలనీలో ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రాన్ని అరుకు పార్లమెంట్ సభ్యులు జి.మాధవి, అరకు శాసనసభ్యులు చెట్టి పాల్గుణ,ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి డా.వెంక టేశ్వర్ సలిజామల మంగళవారం ప్రారంభించారు.

ఆధార్ నమోదు, చిరునామా మార్పు, ఫోటో,బయోమెట్రిక్ నమోదు, పేరు మొబైల్ ఈమెయిల్, ఆధారకార్డు డౌన్లోడ్ చేసుకునే అవకాశం అందుబాటులో కి వచ్చాయి. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధికారి డా.వెంకటేశ్వర్ మాట్లాడుతూ అరకులోయ, పాడేరు, పెడబయలు చింతపల్లి మండల కేంద్రాల్లో ఏర్పాటు చేస్తామని చెప్పారు.

ఆధార్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం బెంగళూరు ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హార్టికల్చర్ టీఎస్పీ నిధులతో డుంబ్రిగుడ మండలం సాగర, అరకులోయ మండలం చినలబడు పంచాయతీ రైతులకు మామిడి, నేరేడు, సీతాఫలం, కరివేపాకు, బెండ, ఉల్లి విత్తనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రతేకాధికారి పి.హెచ్ ఓ జి.ప్రభాకరరావు, ఎంపిడివో జి.వి రాంబాబు, పి.ఎం.యూ.టి డబ్ల్యూ సి..పి.ఓ సంజాయ్ సిన్హా, ఇన్నోవేషన్ పీఓ అంజన, పి ఐ ఓ ఐటీడీఏ వెసివిల, స్పెషల్ కన్సల్టెంట్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

వరద ప్రభావిత ప్రాంతాలలో "పితాని" పర్యటన

బాధితులకు సహాయం...

ముమ్మిడివరం : తూర్పుగోదావరి జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గ పరిధిలో గోదావరి వరద ప్రభావిత ప్రాంతాల్లో జనసేన పార్టీ రాష్ట్ర పి ఎ సి సభ్యులు, నియోజకవర్గ ఇన్చార్జి పితాని బాలకృష్ణ మంగళవారం విస్తృతంగా పర్యటిం చారు. బాధితులకు కూరగాయలను ఆయన పంపిణీ చేశారు. వరద ప్రభావిత గ్రామాల్లో మొలలోతు నీటిలో నడుస్తూ ఆయన బాధితులను పరామర్శించారు. ముఖ్యంగా ఐపోలవరం మండలం కేశన కుర్రు పంచాయతీ పొగాకు లంక గ్రామం పూర్తిగా నీట మునిగింది. అనేక చోట్ల ముంపునకు గురైన ఇళ్లను పరిశీలించిన ఆయన బాధితులకు ప్రభుత్వం తరపున సహాయం అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. బాధితులు తమ సమస్యలను ఆయనకు వివరించారు. వరదల వల్ల చాలా నష్టపోయామని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

చాలా చోట్ల ఇల్లు బాగా దెబ్బతిన్నాయి. మరికొన్నిచోట్ల పూరిల్లు వరద నీటితో అక్కడి నుండి పూర్తిగా మునిగిపోయాయి. ఇల్లు దెబ్బతిన్న బాధితుల పరిస్థితి దయనీయంగా మారింది. బాధితులకు అండగా ఉంటామని పితాని బాలకృష్ణ వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు గుద్దటి జమ్మి, గోదాశి పుండరీష్, కోన సోము, బొంతు కనకారావు, తాళ్లూరు ప్రసాద్, మచ్చ నాగబాబు, బండారు వెటకన్న బాబు తో పాటు స్థానికంగా పెద్ద ఎత్తున జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

చోడవరం స్వయంభు విఘ్నేశ్వర స్వామి

హుండీ లెక్కింపు

చోడవరం : పట్టణంలోని స్వయంభు విగ్నేశ్వర స్వామి హుండీ ని మంగళవారం లెక్కించారు. దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ శ్రీ శ్రీనివాస రాజు పర్యవేక్షణలో హుండీ లెక్కింపు చేపట్టారు. మొత్తం 94 రోజులకు గాను 1 లక్ష, ఒక వెయ్యి, 131 రూపాయి ఆదాయం వచ్చినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవదాయ శాఖ కార్యనిర్వాహణాధికారి ఎస్. వి. వి. సత్యనారాయణ మూర్తి, ఆలయ ప్రధాన అర్చకులు కొడమంచిలి చలపతిరావు, కొడ మంచిలి వెంకట్రావు, సేవక బృందం పాల్గొన్నారు.

సచివాలయం సిబ్బంది ఎ.అస్లాం స్వయంవరపు లక్ష్మి, తులసి, సెక్రటరీ పి.వి. కిరణ్‌కుమార్ వాలంటీర్స్ గుణవతి, కావేరి, ప్రసాద్ లు ప్రజలకు పరీక్షలు నిర్వహించిన సిబ్బంది కి సహకారం అందచేసి, ప్రజలకు సకాలంలో పరీక్షలు చేసుకొని, భౌతిక దూరం పాటించుట, మాస్క్, శానిటైజర్స్ వాడాలని జాగ్రత్తలు తెలియజేశారు.

పదవతరగతి విద్యార్థులు చేయూత

భీమునిపట్నం : భీమిలి మండలం తాటితూరు గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1997-98 సంవత్సరం పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు తోటి స్నేహితులకు చేయూత నందించారు. తమతో పాటు కలిసి చదువుకున్న జీతాలు, ఉపాధి లేక ఇబ్బంది పడుతున్న 13 మంది మిత్రులకు మిగతా మిత్రులందరి సహాయం తో సుమారు 26 వేల రూపాయలు విలువగల నిత్యావసర సరుకులను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో మిత్రులు మాట్లాడుతూ మాతోటి స్నేహితులు కరోనా మహమ్మారి కారణంగా ఇబ్బందులు పడుతున్నారనీ వారికి సహాయం చేయాలనీ మిగతా అందరం కలిసి ఈవిధంగా సహాయం చేసినట్లు తెలిపారు. ఇటువంటి కార్యక్రమంలో పాల్గొన్నందుకు సంతోషంగా ఉందని అన్నారు. ఇంకా ఇటువంటి సహాయ కార్య క్రమాలు ఇంకెన్నో చేయగలిగే శక్తి భగవంతుడు మాకు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమం కొవిడ్ - 19 నిబంధనలకు లోబడి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 1997-98 బ్యాచ్ 23 మంది మిత్రులు పాల్గొన్నారు.

స్లాబ్ పెచ్చులు ఊడిన పాఠశాలను పరిశీలించిన ఎంఈఓ దేవరాయల్

అచ్యుతాపురం : మండలంలో దోసూరు పంచాయితీ శివారు రావి పాలెం పాఠశాల స్లాబ్ పెచ్చులు ఊడి కింద పడడంతో గ్రామస్తుల ఫిర్యాదుతో మండల విద్యా శాఖాధికారి దేవ రాయల్ పాఠశాలను మంగళవారం పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు కారణంగా పాఠ శాల స్లాబ్ పెచ్చులు ఊడి పడ్డా యన్నారు. పాఠశాల పరి స్థితిపై పై అధికారులకు తెలియజేశామన్నారు. ఈయన వెంట సిఆర్పి రవి ఉన్నారు.

పీలాకు శుభాకాంక్షలు

తెలిపిన శెట్టి



అనకాపల్లి : అనకాపల్లి మాజీ శాసన సభ్యులు పీలా గోవింద సత్యనారాయణ జన్మదిన వేడుకలు మంగళవారం ఆయన స్వగృహంలో నిరాడంబరంగా జరిగాయి.

ఈ సందర్భంగా కొండు పాలెం మాజీ ఎంపీటీసీ శెట్టి వెంకటరమణ, సంతపాలెం మాజీ సర్పంచ్ గంగిరెడ్ల గోవింద్, మధుపాడ నర్సింగరావు, తదితరులు ఆయన స్వగృహానికి వెళ్లి గజమాలతో సత్కరించి పీలా గోవింద్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

కార్మిక నేత ప్రభాకర్ చౌదరి మృతి

అనకాపల్లి : తెలుగుదేశం పార్టీలో కార్మిక నాయకుడిగా గుర్తింపు పొందిన గుత్తా ప్రభాకర్ చౌదరి సోమవారం రాత్రి విశాఖపట్నం కిమ్స్ హాస్పటల్ లో అకాల మరణం చెందారు 1985 నుండి తెలుగుదేశం పార్టీలో క్రియాశీలక సభ్యులుగా చేరి కార్మిక సమస్యల పట్ల స్పందించి పని చేసేవారికి న్యాయం కోసం ఇళ్ల పట్టాలు గురించి ఉపాధి అవకాశాల గురించి ఆనాటి శాసనసభ్యులు శ్రీ దాడి వీరభద్రరావు దృష్టికి తీసుకురావడం పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేసే వ్యక్తిగా అందరితో " అన్న " అని ఆప్యాయంగా పిలిపించుకునే వ్యక్తిగా పేరుపొందారు అందర్నీ తమ్ముడు పిలిచి స్నేహభావంతో దగ్గరగా ఉంటూ సుఖం సంతోషం దుఃఖం సమపాళ్ళలో ఉంటూ అందరూ మధ్య ఉండేవిధంగా చౌదరి అన్న ఉండేవారు తెలుగుదేశం పార్టీలో మొదటిసారిగా 1995 సంవత్సరం పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గా పని చేశారు అందరూ సహాయ సహకారాలతో పార్టీని ముందుకు నడిపారు.

కార్మిక సంఘ నాయకుడిగానే టిఎన్‌టియుసి శాఖను అనకాపల్లి లో ప్రారంభించి చనిపోయేవరకు రాష్ట్ర టీఎన్టీయూసీ కార్యదర్శిగా ఉన్నారు గంటా శ్రీనివాసరావు అభిమానంతో ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా డైరెక్టర్ గా రెండు సంవత్సరాలు పదవీ కాలంలో ఉన్నారు అవంతి శ్రీనివాసరావు పదవీ కాలంలో జడ్ ఆర్ సి మెంబర్ రెండు సంవత్సరాలు పదవిలో ఉండి రైల్వే సమస్యలపై ఈస్ట్ కోస్ట్ రైల్వే లో జరుగుతున్న అవకతవకలను అధికారుల దృష్టికి తీసుకురావడం జరిగింది నిరంతరం తన కుటుంబం కన్నా పార్టీకే ప్రాముఖ్యత ఇచ్చి పార్టీ తోనే బ్రతికారు ఇటువంటి వ్యక్తి మన మధ్యన లేకపోవడం తీవ్ర విచారకరం బాధాకరం తెలుగుదేశం పార్టీకి ఒక సీనియర్ నాయకులు కోల్పోయిందని పార్టీకి తీరని లోటని శాసనమండలి సభ్యులు శ్రీ బుద్ధ నాగ జగదీశ్వరరావు తెలిపారు ప్రభాకర్ చౌదరి ముక్కుకి సూటిగా ఉన్నది ఉన్నట్లుగా ఎవరు ఏమి తప్పుగా మాట్లాడిన వెంటనే ఖండించిన వ్యక్తిని అటువంటి వ్యక్తి చనిపోవడం చాలా బాధాకరం అని శ్రీ పీలా గోవింద సత్యనారాయణ అన్నారు చౌదరి అన్న లేకపోవడం తెలుగుదేశం పార్టీకి లోటని అందరితో సంతోషంగా ఉండే వ్యక్తిని పార్టీ పట్ల విధేయతతో ఉన్న వ్యక్తి అతని పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి నియోజవర్గం ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ అతని కుటుంబానికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతున్ని ప్రార్థిస్తు నివాళు లర్పించిన పార్టీ నాయకులు డాక్టర్ నారాయణ రావు కొణతాల వెంకటరావు దంతులూరి రాజబాబు బొలిశెట్టి శ్రీనివాస రావుమల్ల సురేంద్ర బొడ్డేడ జోగి నాయుడు కొణతాల నూక నాయుడు పచ్చి కూర రాము కాయల మురళి కొణతాల శ్రీనివాసరావు నడిపల్లి గణేష వేగి గోపికృష్ణ సింగు పెంటకోట రాము ఉ గ్గిన రమణమూర్తి బొడ్డేడ మురళి పాలిమేర నాయుడు పట్టణ వార్డు అధ్యక్ష కార్యదర్శి నివాళులర్పించారు.

25వ రోజు కొనసాగిన మాస్కులు పంపిణీ

అనకాపల్లి : కరోనా నివారణ లో బాగంగా ఉపయోగించే మాస్కులు, శానిటైజర్ల ను జై అనకాపల్లి సేన ఆధ్వర్యంలో 25 వ రోజు వెంకు పాలెం గ్రామంలో ని రామాలయం వద్ద పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జై అనకాపల్లి సేన కార్యదర్శులు బొడ్డేడ మధు కుమార్,దాడి బుజ్జి లు మాట్లాడుతూ కరోనా మహమ్మరి అంతరించే వరకు అనకాపల్లి సేన ఆధ్వర్యంలో మాస్కులు, శానిటైజర్ లు అందరికీ అందుబాటులో ఉంచాలన్న సంకల్పంతో తమ నాయకుడు కొణతాల సీతారాం పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. అందులో భాగంగా నేడు 250 మందికి పంపిణీ చేయడం జరిగందన్నారు. ఈ కార్యక్రమంలో కాండ్రేగుల రామచంద్ర రావు జోడా దిలీప్ కుమార్, రాపేటి వెంకట అప్పారావు పొల మరశెట్టి గిరి నాయుడు, మళ్ల సురేష్ శేఖర్, ఆడారి రామకృష్ణ, గ్రామ పెద్దలు మహిళా కార్యకర్తలు సీతారాం అభిమానులు పాల్గొన్నారు

విజయభాను సంపాదకీయం

జల తాండవం

వరుసగా ఐదు రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా వానలు కురుస్తుండటంతో గోదావరీ కృష్ణాతో పాటు పెన్‌గంగ, ప్రాణహిత, మానేరు, మున్నేరు, కిన్నెర సాని తదితర నదులు, ఉపనదులు ఉగ్రరూపం దాల్చాయి. జంపన్నవాగు, మోయ తుమ్మెద, కోడిపుంజుల వాగు, దుందుభి వాగు, మూలవాగు- రాష్ట్రమంతటా అనేక వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. పొచ్చెర వంటి జలపాతాలు ఎగిసిపడుతున్నాయి. భారీగా వానలు కురిసినప్పుడు రహదారులు జలమయం కావడం వంటి సమస్యలు సాధారణమే. కానీ వరంగల్- హనుమకొండలోని కాలనీలు జలమయం కావడమేమిటి? రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమై భారీ ఎత్తున సహాయ చర్యలు చేపట్టకపోతే ప్రజలు ఎంతో ఇబ్బందులు పడేవారు. మంత్రి కేటీఆర్ మార్గదర్శకత్వంలో ప్రభుత్వ యంత్రాంగం అతివేగంగా స్పందించింది. సహాయక బృందాలను దింపి మరపడవలను కూడా ఉపయోగించి వేలాది మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించింది. గోదావరి పొడుగునా గ్రామాలను ఖాళీ చేయించి జనాలను సహాయ శిబిరాలలోకి చేర్చింది. జలదిగ్బంధంలో ఉన్న రైతులను హెలికాప్టర్ ద్వారా కాపాడింది.

పూర్వం వానలు పడినా, చెరువులు మత్తడి దుంకినా ఊళ్ళు మునగకపోయేవి. కానీ ఇప్పుడు నగర వాడలు నీటిలో చిక్కుకుపోవడమేమిటనేది ఆలోచించవలసిన విషయం. 2015లో ముఖ్యమంత్రి కేసీఆర్ వరంగల్ సందర్శించినప్పుడు, నగర విస్తరణ అశాస్త్రీయంగా జరిగిందని హెచ్చరించారు. వరంగల్‌లోని 30 శాతం ప్రజానీకం 183 మురికి వాడలలో నివసిస్తున్నది. మధ్యతరగతి కాలనీల ఏర్పాటు కూడా చక్కగా లేదు. ఇంతగా విజ్ఞానాభివృద్ధి జరిగిన ఆధునిక యుగంలో నగరజీవనం ఎంత సుఖదాయకంగా ఉండాలి? వరంగల్ కావచ్చు, కరీంనగర్ కావచ్చు- పట్టణ ప్రాంతాలను అమెరికా నగరాలను తలపించే రీతిలో తీర్చిదిద్దాలనేది ముఖ్యమంత్రి ఆకాంక్ష. కానీ తెలంగాణ సంక్షేమాన్ని సహించలేని శక్తులు అవరోధాలను కలిగిస్తున్నాయి. ఏ అభివృద్ధి కార్యక్రమం చేపట్టినా న్యాయస్థానాన్ని ఆశ్రయించడం లేదా ప్రజల చేత ఆందోళనలు చేయించడం ద్వారా అడ్డుకుంటున్నాయి.

తెలంగాణ ఏర్పడిన తరువాత రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలు వరద బీభత్సాన్ని చాలా వరకు కట్టడి చేశాయి. ఇందుకు మిషన్ కాకతీయ పథకం ఒక ఉదాహరణ. పరాయి పాలనలో వానలు పడినప్పుడల్లా వేలాది చెరువు కట్టలకు గండ్లు పడేవి. దీనివల్ల ప్రాణ, ఆస్తి నష్టం జరిగేది. వెంటనే ఆ గండ్లను పూడ్చకపోవడం వల్ల చెరువులు నిరుపయోగమయ్యేవి. 2010లో నైతే నాలుగు వేలకు పైగా చెరువుల కట్టలు తెగిపోయాయి. మిషన్ కాకతీయ ప్రారంభమైన తరువాత చెరువు కట్టలకు గండ్లు పడటం చాలా వరకు తగ్గిపోయింది. 2017లో 43, 2018లో 125, 2019లో 100 చెరువులకు మాత్రమే గండ్లు పడ్డాయి. గ్రామాలను, నగరాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం మాత్రమే తలచుకుంటే సరిపోదు. ప్రజలు చైతన్యవంతులై తమ వంతు కృషి చేయాలి. పరాయిశక్తుల కుట్రలను తిప్పికొట్టాలి.

ఎయిమ్స్‌లో చేరిన అమిత్‌షా

దిల్లీ : కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా దిల్లీలోని ఎయిమ్స్‌లో చేరారు. ఇటీవల కొవిడ్ సోకడంలో ఆయన గురుగ్రామ్ మేదాంత ఆస్పత్రిలో చికిత్స తీసుకున్న విషయం తెలిసిందే. ఆగస్టు 2న కొవిడ్ సోకడంతో వైద్యుల సూచన మేరకు ఆయన గురుగ్రామ్ ఆస్పత్రిలో చేరారు. మరోసారి పరీక్షల్లో నెగిటివ్ వచ్చినట్టు ఈనెల 14న అమిత్ షా ట్వీట్ చేశారు.

తాజాగా శ్వాసకోశ సమస్యతోపాటు రెండు మూడు రోజులుగా ఒంటి నొప్పులు రావడంతో ఆయన ఎయిమ్స్‌లో చేరినట్లు వైద్యులు తెలిపారు. ఎయిమ్స్ డైరెక్టర్ డాక్టర్ రణదీప్ గులేరియా నేతృత్వంలో అమిత్ షాకు చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యంగానే ఉన్నారని ఎయిమ్స్ వైద్యులు ప్రకటించారు. ఆసుపత్రి నుంచే విధులు నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు. ఆయన అర్ధరాత్రి 2 గంటలకు ఎయిమ్స్‌లో చేరినట్లు సమాచారం.

హెర్డ్ ఇమ్యూనిటీపై చిగురిస్తున్న ఆశలు...!



వాషింగ్టన్ : హెర్డ్ ఇమ్యునిటీ అంటే ఏదైనా ఒక వ్యాధి జనాభాలోని ఒక పెద్ద భాగంలో వ్యాపిస్తే, మనుషుల్లోని రోగ నిరోధక శక్తి (ఇమ్యునిటీ పవర్) ఆ వ్యాధి వ్యాపించకుండా అడ్డుకునేందుకు సాయం చేస్తుంది. అంటే, జనాభా ఆ వ్యాధితో పోరాడి పూర్తిగా కోలుకోగలరు. వారు ఆ వ్యాధి నుంచి రక్షణ పొందుతారు. రోగ నిరోధక లక్షణాలు అభివృద్ధి చెందుతాయి. వారిలో ఆ వైరస్‌ను తట్టుకోగలిగే రోగనిరోధక కణాలు పెరుగుతాయి. క్రమంగా జనం 'ఇమ్యూన్' అయ్యే కొద్దీ, వైరస్ వ్యాపించే ప్రమాదం కూడా తగ్గుతూ ఉంటుంది. దానివల్ల కరోనా రానివారికి, ఆ వ్యాధికి ఇమ్యూన్ కాని వారికి పరోక్షంగా రక్షణ లభిస్తుంది. అయితే, కరోనా వైరస్ విషయంలో ఇప్పటిదాకా ఈ హెర్డ్ ఇమ్యునిటీపై ఎన్నో అనుమానాలున్నాయి.

తాజాగా అమెరికా శాస్త్రవేత్తల అధ్యయనంలో తేలిన ఓ అంశం దీనిపై ఆశలు చిగురింపజేస్తున్నది. కరోనా వైరస్ రోగనిరోధక ప్రతిస్పందనలను నెలలకొద్దీ పర్యవేక్షిస్తున్న సైంటిస్టుల బృందం.. తేలికపాటి లక్షణాలున్న వ్యక్తులలో కూడా వారు కోలుకున్న తర్వాత సార్స్ సీఓవీ2కు శాశ్వత రోగనిరోధక శక్తి కనిపిస్తున్నదని తేల్చారు. అంటే కొవిడ్‌తో కోలుకున్న రోగుల్లో కొన్ని నెలల తర్వాత కూడా కరోనా వైరస్‌ను గుర్తించే బీ సెల్స్, టీ సెల్స్ కొనసాగుతున్నాయని గుర్తించారు. దీంతో టీకా వస్తే తప్ప హెర్డ్ ఇమ్యునిటీ సాధ్యం కాదనే భావన తప్పని తేల్చారు.

'ఇది మీరు కోరుకునేదే.. కొవిడ్‌తో కోలుకున్న రోగుల్లో రక్షణాత్మక రోగనిరోధక ప్రతిస్పందనలు కనిపిస్తున్నాయి.' అని వాషింగ్టన్ విశ్వవిద్యాలయంలోని ఇమ్యునాలజిస్ట్, ఈ అధ్యయనానికి నేతృత్వం వహించిన మారియన్ పెప్పర్ పేర్కొన్నారు.

ఈ రోగనిరోధక ప్రతిస్పందనలు ఎంతకాలం ఉంటాయో తెలియనప్పటికీ కరోనా వైరస్ సంక్రమణను ప్రస్తుతం అడ్డుకోగలవని చెప్పారు. అయితే, కరోనాబారినపడి కోలుకున్నవారు రెండోసారి మహమ్మారి బారినపడలేదని తేలేంతవరకూ ఈ హెర్డ్ ఇమ్యునిటీపై తుది నిర్ధారణకు రాలేమన్నారు.

కాగా, ఈ అధ్యయన ఫలితాలు రోగనిరోధక వ్యవస్థను మోసగించగల వైరస్ సామర్థ్యంపై బహిర్గతమైన ఇటీవలి ఆందోళనలను అరికట్టడానికి సహాయపడతాయని, టీకా తయారీలోనూ ఉపయోగపడుతాయని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు.

ఆధార్ కార్డును లాక్ చేయండిలా.. దుర్వినియోగం కాకుండా చూసుకోండి

ప్రతి భారతీయుడి జీవితంలో ఆధార్ కార్డు ముఖ్యమైన భాగంగా మారింది. ప్రతి ముఖ్యమైన పనిలో ఉపయోగించడమే కాకుండా ఎక్కడ, ఎలా దుర్వినియోగం అవుతోందనే విషయాలు కూడా తెలుసుకోవాలి. మన ఆధార్ కార్డు దుర్వినియోగం అవుతోందని ఎవుడైనా భావిస్తే.. ఆధార్ కార్డును లాక్ చేసుకోండి. ఆధార్ కార్డు లాక్, అన్‌లాక్ చేసే సదుపాయాన్ని యూఐడీఏఐ కల్పించింది. మనం మన ఆధార్ కార్డును ఎప్పుడైనా లాక్ చేసుకోవచ్చు. ఎప్పుడైనా అన్‌లాక్ చేసుకోవచ్చు. ఆధార్ కార్డును లాక్ చేయడం అంటే ఆధార్ కార్డు యొక్క 12-అంకెల సంఖ్య స్థానంలో 16-అంకెల వర్చువల్ ఐడీని (వీఐడీ) ఉపయోగించడమే. ఆధార్ నంబర్‌ను యూఐడీ అని కూడా పిలుస్తారు. అంటే ప్రత్యేకమైన ఐడీ సంఖ్య.. వర్చువల్ ఐడీలో చిన్న వీఐడీ ఉంటుంది.

లాక్ చేసే విధానం..

ఆధార్ నంబర్ (యూఐడీ) ను లాక్ చేయడానికి మొదట ఒక వీఐడీ తయారుచేయాలి. వర్చువల్ ఐడి లేనివారు ఎస్ఎంఎస్ సేవ లేదా యూఐడీఏఐ యొక్క రెసిడెంట్ పోర్టల్‌లోకి వెళ్లి పొందవచ్చు. వీఐడీని రూపొందించడానికి ఎస్ఎంఎస్ సేవను ఉపయోగించాలనుకుంటే.. మొబైల్ జీవీఐడీ స్థలంలో యూఐడీ చివరి 4 లేదా 8 అంకెలను టైప్ చేసి ఈ సందేశాన్ని 1947 కు పంపాలి. అప్పుడు తిరుగు జవాబులో వీఐడీ అందుతుంది.

లాక్ / అన్‌లాక్ చేయడానికి దశలు

యూఐడీఏఐ యొక్క రెసిడెంట్ పోర్టల్ ను ఓపెన్ చేసి నా ఆధార్ పై క్లిక్ చేసి ఆధార్ సర్వీసెస్ కి వెళ్లాలి. లాక్ & అన్‌లాక్ ఎంపికలు ఇక్కడ కనిపిస్తాయి. యూఐడీ లాక్ రేడియో బటన్‌ను ఎంచుకుని యూఐడీ సంఖ్య, పూర్తి పేరు, పిన్ కోడ్‌ను నమోదు చేయాలి. దీని తరువాత పంపు ఓటీపీ ఎంచుకోండి లేదా టీఓటీపీ ఎంచుకొని సెండ్ బటన్ నొక్కండి. ఇప్పుడు మీ యూఐడీ విజయవంతంగా లాక్ అవుతుంది.

ఇక యూఐడీని అన్‌లాక్ చేయడానికి.. మీకు తాజా వీఐడీ సంఖ్య ఉండాలి. లేనిపక్షంలో ఎస్ఎంఎస్ సేవ ద్వారా దీనిని పొందవచ్చు. ఈ రకమైన మొబైల్ కోసం - ఆర్వీఐడీ స్పేస్ యూఐడీ చివరి 4 లేదా 8 అంకెలు టైప్ చేసి ఈ సందేశాన్ని 1947 కు పంపండి. మీరు వీఐడీ పొందిన తర్వాత మళ్ళీ వెబ్‌సైట్‌కి వెళ్లి, అన్‌లాక్ రేడియో బటన్‌ను ఎంచుకోండి. ఇక్కడ కొత్త వీఐడీ ని ఎంటర్ చేసి, ఓటీపీ పంపి క్లిక్ చేయండి లేదా టీఓటీపీ ఎంచుని సెండ్ బటన్ నొక్కండి. దాంతో మీరు యూఐడీ విజయవంతంగా అన్‌లాక్ అవుతుంది. ఆధార్ నంబర్‌తో పాటు ఆధార్ బయోమెట్రిక్‌లను కూడా అన్‌లాక్ చేయవచ్చు. దీని కోసం రెసిడెంట్ పోర్టల్ తెరిచి.. మొదట ఆధార్, తరువాత ఆధార్ సర్వీస్ కి వెళ్లి లాక్ / అన్లాక్ బయోమెట్రిక్స్ పై క్లిక్ చేయాలి.

ఇది ఆధార్ నంబర్ లేదా వీఐడీ నంబర్‌ను నమోదు చేసిన తరువాత, క్యాప్చ్ కోడ్‌ను వ్రాసి, రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌పై ఓటీపీ పొందాలి. ఓటీపీ వ్రాసి సెండ్ బటన్ పై క్లిక్ చేయగానే బయోమెట్రిక్ లాక్ చేయబడుతుంది. అన్‌లాక్ చేయడానికి అన్‌లాక్ బయోమెట్రిక్ పై క్లిక్ చేస్తే చాలు. ఇది ఎంతో సురక్షితం. అలాగే దుర్వినియోగం కాకుండా చూసుకోవచ్చు.

ప్రధాని ఫోన్ చేసి.. ధోనీని ఒప్పించాలి

మహీపై భారీ ఆశలు పెట్టుకున్న షోయబ్ అక్తర్..

ఇంటర్నెట్‌డెస్క్: వచ్చే ఏడాది భారత్‌లో నిర్వహించే టీ20 ప్రపంచకప్ ఆడిన తర్వాతే ధోనీ అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలకాలని పాకిస్థాన్ మాజీ పేసర్ షోయబ్ అక్తర్ అభిప్రాయపడ్డాడు. ఏడాది కాలంగా ఆటకు దూరమైన మహీ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తన నిర్ణయాన్ని ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో అతడు జట్టుకు చేసిన సేవలపై క్రికెటర్లు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. టీమ్‌ఇండియాకు అతడు అందించిన విజయాల్ని, జట్టును నడిపించిన తీరును మెచ్చుకుంటున్నారు. ఈ క్రమంలోనే స్పందించిన అక్తర్ ఓ యూట్యూబ్ ఛానల్‌లో మాట్లాడుతూ ధోనీ ఆటపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.

సమయం

పరిశుభ్ర ధరిత్రి

ఆరోగ్యమే మహా భాగ్యం అన్నది ఆర్యోక్తి
బలవర్ధక ఆహారం చక్కని పరిసరాలు చల్లని గాలి ,
కల్మాష రహిత మనస్సు ఆరోగ్య హేతువు
శుచి శుభ్రత దైనందిన జీవితం లో అవసరాలు
పరిశుభ్రత నెలకొన్న చోత దైవత్వం వెల్లివిరుస్తుంది
మనసుకు పట్టిన మకిలి ,సంకుచితత్వం ప్రక్షళనతో
కాలుష్య రహిత సమాజం సాధ్యం
పరిశుభ్రమైన ఈల్లు లక్ష్మీదేవికి ఆవాసం
స్వచ్ఛత సాధనయే మన లక్ష్యం కావాలి
పంచ భూతాల్లో ఒకతైన ధరిత్రి
మన ఉనికికి ఆధారం
పవిత్ర భూమిని పరిషుద్ధం గా
తీర్చిదిద్దడమే మనందరి నైతిక బాధ్యత, కర్తవ్యం

కవిత రచన :
సి. ప్రతాప్

పంచాంగం

అమావాస్య ఉ.8.22; మఘ తె.4.08; సా.వ.4.35ల 6.07.

బుధవారం 19-08-2020

మేషం : ప్రముఖుల సహాయంతో ఒక సమస్య నుంచి క్షేమంగా బయట పడతారు. ఖర్చులు, చెల్లింపులు ప్రయోజనకరంగా ఉంటాయి. ఇతరుల విషయాలకు దూరంగా ఉండటం క్షేమదాయకం. రుణం ఏ కొంతైనా తీర్చాలన్న మీ సంకల్పం నెరవేరుతుంది. స్త్రీలు గృహాలంకరణ, విలాస వస్తువుల పట్ల శ్రద్ధ కనబరుస్తారు. **వృషభం** :పారిశ్రామిక రంగాల వారికి కార్మికులతో సత్సంబంధాలు నెలకొంటాయి. క్యాటరింగ్ పనివారలు, చేతివృత్తుల వారికి ఆశాజనకం. తరచూ వేడుకలు, శుభకార్యాలలో పాల్గొంటారు. ఆరోగ్యం విషయంలో తగు జాగ్రత్తలు అవసరం. ఖర్చులు, చెల్లింపుల్లో ఏకాగ్రత వహించండి. విద్యార్థుల్లో ఏకాగ్రత, పట్టుదల చోటు చేసుకుంటాయి. **మిధునం** : మీ యత్నాలు కొంత ఆలస్యంగానైనా పరిపూర్ణంగా పూర్తవుతాయి. నూతన పెట్టుబడులు, వ్యాపారాలకు అనుకూలం. చేపట్టిన పనుల్లో శ్రమాధిక్యత, ప్రయోసలు ఎదుర్కొంటారు. స్త్రీలకు బంధువుల వైఖరి నిరుత్సాహం కలిగిస్తుంది. అవివాహితులు శుభవార్తలు అందుకుంటారు. బంధువులతో మనస్పర్థలు తలెత్తుతాయి. **కర్కాటకం** : వస్త్ర, బంగారం, వెండి, ఫ్యాన్సీ వ్యాపారులకు పురోభివృద్ధి. మిత్రుల సహకారంతో కొత్త యత్నాలు మొదలెడతారు. ఆధ్యాత్మిక విషయాలపట్ల ఆసక్తి పెరుగుతుంది. ఉద్యోగస్తులు పై అధికారులను మెప్పిస్తారు. నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు అనుకూలిస్తాయి. స్పెక్యులేషన్ రంగాల వారికి నిరుత్సాహం తప్పదు. **సింహం** :నిరుద్యోగులు, చేతి వృత్తుల వారికి ఆశాజనకం. వేడుకలు, శుభకార్యాల్లో అందరినీ ఆకట్టుకుంటారు. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. భాగస్వామిక చర్చల్లో కొత్త విషయాలు చోటు చేసుకుంటాయి. పారిశ్రామిక రంగాల వారికి ఊహించని చికాకులు ఎదురవుతాయి. ఆర్థిక లావాదేవీలు సామాన్యంగా ఉంటాయి. **కన్య** :ఆత్మీయుల నుంచి ఆహ్వానాలు అందుకుంటారు. వ్యాపారాలకు కొత్త కొత్త పథకాలు, ప్రణాళికలు రూపొందిస్తారు. దంపతుల మధ్య పలు ఆలోచనలు చోటు చేసుకుంటాయి. ధన వ్యయంలో ఏకాగ్రత వహించండి. చేపట్టిన పనులు ఆశించినంత చురుకుగా సాగవు. ఎదురు చూడకుండానే మీకు కొత్త అవకాశాలు లభిస్తాయి. **తుల** : ఖర్చులు, చెల్లింపుల్లో ఏకాగ్రత వహించండి. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణాలు మంచివి కాదని గమనించండి. వస్త్ర, ఫ్యాన్సీ, మందులు, రసాయన సుగంధ ద్రవ్య వ్యాపారులకు పురోభివృద్ధి. కోర్టు వ్యవహారాలలో ప్లీడరు, ప్లీడరు గుమస్తాలకు ఊహించని చికాకులు ఎదురవుతాయి. ఖర్చులు అధికమవుతాయి. **వృశ్చికం** :ఆలయాలను సందర్శిస్తారు. బంధువులతో తెగిపోయిన సంబంధాలు బలపడతాయి. ఆత్మీయుల కలయిక సంతోషం కలిగిస్తుంది. వ్యాపారాభివృద్ధికై చేయు కృషిలో రాణిస్తారు. రావలసిన ధనం అందటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. మీ కార్యక్రమాలు, పనులు వాయిదా వేసుకోవాల్సి వస్తుంది. **ధనుస్సు** :వ్యాపారాల విస్తరణలు, పరిశ్రమల స్థాపనలకు కావలసిన అనుమతులు మంజూరు కాగలవు. ఒక వ్యవహారం నిమిత్తం న్యాయవాదులతో సంప్రదింపులు జరుపుతారు. గృహంలో ఒక శుభకార్యానికి అనువైన పరిస్థితులు నెలకొంటాయి. మీ విలువైన వస్తువులు, పత్రాల విషయంలో తగు జాగ్రత్తలు అవసరం. **మకరం** :స్త్రీలకు బంధువుల రాక వల్ల ఒత్తిడి, పనిభారం అధికమవుతాయి. పత్రిక, ప్రైవేటు సంస్థల్లోని వారికి యాజమాన్యం తీరు ఆందోళన కలిగిస్తుంది. చేతివృత్తులు, క్యాటరింగ్ పనివారలకు సదవకాశాలు లభిస్తాయి. ఏజెన్సీ, నూతన కాంట్రాక్టుల విషయంలో పునరాలోచన అవసరం. గృహ నిర్మాణాలు, మరమ్మతులు అనుకూలిస్తాయి. **కుంభం** :తలచిన పనుల్లో జయం లాంటి శుభ సూచకాలున్నాయి. ఎంత ధనం వెచ్చించినా కోరుకున్న వస్తువు దక్కించుకుంటారు. స్త్రీలకు నూతన పరిచయాలు, చుట్టుప్రక్కల వారి నుంచి ఆహ్వానాలు అందుతాయి. హామీలు, మధ్యవర్తిత్వాలకు దూరంగా ఉండటం మంచిది. ఒక వ్యవహారం అనుకోకుండా మీకు అనుకూలిస్తుంది. **మీనం** :ఆడిటర్లు, అకౌంట్స్ రంగాల వారికి ఒత్తిడి, పనిభారం అధికం. నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాల్లో నిలదొక్కుకుంటారు. క్రయ విక్రయాలు లాభసాటిగా సాగుతాయి. కాంట్రాక్టర్లకు నూతన టెండర్ల విషయంలో లౌక్యం అవసరం. నూతన

సువర్ణముఖి నదీ తీరమున వెలసిన శ్రీకాళహస్తీశ్వరుడు



సువర్ణముఖీ నదీ తీరమున వెలసిన ఈ స్వామి శ్రీకాళహస్తీశ్వరుడు. స్వయంభువు లింగము, లింగమునకెదురుగా వున్న దీపము లింగము నుండి వచ్చు గాలికి రెపరెపలాడును. శ్రీకాళహస్తిని దక్షిణ కాశీ అని అంటారు. ఇక్కడి అమ్మవారు జ్ఞానప్రసూనాంబ, అంబాత్రయములలో ఒకరు. శివలింగము ఇక్కడ వర్తులాకారము వలె గాక చతుర్రసముగ వుంటుంది. ఇది కార్తీకమాసంలో తప్పక సందర్శించవలసిన క్షేత్రం...

స్థల పురాణాల ప్రకారం ఇది బ్రహ్మకు జ్ఞానమును ప్రసాదించిన ప్రదేశం. వశిష్ఠుడు, సాలెపురుగు, పాము, ఏనుగు, బోయడు అయిన తిన్నడు (కన్నప్ప), వేశ్య కన్యలు, యాదవ రాజు, శ్రీ కాళహస్తీశ్వర మాహాత్మం వ్రాసిన దూర్జటి) వంటి వారి కథలు ఈ క్షేత్ర మహాత్మ్యంతో పెనవేసుకొని ఉన్నాయి.

కన్నప్ప అనే వేటగాడు నిత్యం స్వామిని కొలుస్తుండేవాడు . అతని భక్తిని పరీక్షించడానికి స్వామి ఒకరోజు తన కంటినుండి నెత్తురు కార్చేడట. వెం టనే కన్నప్ప తన కన్ను పీకి స్వామి కంటికి అమర్చాడట. అప్పుడు స్వామి రెండవకంటి నుండి కూడ నెత్తురు కారటం మొదలయింది. భక్తుడె%న కన్నప్ప సందేహించకుండా తన రెండవకన్ను కూడా పీకి స్వామికి అమ ర్చాడు. స్వామి ప్రత్యక్షమె% భక్తుడె%న కన్నప్పని కరుణించి ముక్తి ప్రసాదిం చాడు. ఈ దేవాలయము చాలా పెద్దది, పై కప్పుపై రంగులతో చిత్రించిన అనేకము లయిన చిత్రములు వున్నాయి. మణికుండేశ్వరాఖ్య అనే మంది రమువున్నది. కాశీ క్షేత్రములో వలె ఇక్కడ చనిపోయే వారికి పరమశివుడు ఓంకార మంత్రమును, తారక మంత్రమును ఉపదేశించి మోక్షము ఇచ్చునని భక్తుల నమ్మకము. పాతాళ విఘ్నేశ్వరాలయం: దేవాలయ ప్రాంతము లోనే పాతాళ విఘ్నేశ్వరాలయము కలదు. దేవాలయమునకు సమీప ములోగల కొండపై భక్త కన్నప్పకి చిన్న ఆలయము నిర్మించారు. శ్రీకాళహస్తీశ్వరాలయము రాజగోపురము యొక్క సింహద్వా రము దక్షిణాభిముఖము. స్వామి వారు ఉత్తరాభిముఖులె% వుంటారు. ఆదిశంకరులు ఇక్కడ శ్రీ చక్రము స్థాపించారు. ఈ క్షేత్రమునకు గల ఇతర నామములు దక్షిణకె%లాసమనియు, సత్య మహా భాస్కరక్షేత్రమనియు, సద్యోముక్తిక్షేత్రమనియు, శివానం దైక నిలయమనియు పేర్కొనటం జరిగింది. మహా శివరాత్రినాడు ఇక్కడ బ్రహ్మాండమైన ఉత్సవం జరుగుతుంది.నాలుగు దిక్కుల దేవుళ్ళు: గుడి గర్భాలయంలోని శ్రీకాళ హస్తీ శ్వర, జ్ఞాన ప్రసూనాంబ విగ్రహాలు. శ్రీకాళహస్తీశ్వర ఆలయం నిర్మాణంలో ఒక ప్రత్యేకత ఉంది. ఇక్కడ వినాయ కుడు, శ్రీకాళహస్తీ శ్వరుడు, జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారు, దక్షిణా మూర్తి ఒక్కొక్కరు ఒక్కొక్క దిక్కునకు అభిముఖులె% ఉన్నారు. ఆలయ దర్శనం ద్వారా చతుర్విధ పురుషార్థ సిద్ధి లభిస్తుందనడానికి ఇది సూచన అని భక్తుల విశ్వాసం. పాతాళ

సంకీర్తన

గణపతి ఉత్తరాభి ముఖునిగాను, జ్ఞాన ప్రసూనాంబ తూర్పు ముఖం గాను, కాళ హస్తీశ్వరుడు పశ్చిమ ముఖంగాను దక్షిణామూర్తి దక్షిణ ముఖం (మహా ద్వారం ఎదురు)గాను ఉన్నారు. కాళహస్తిలోని శివలింగం పంచ లింగాలలో వాయులింగంగా ప్రసిద్ధి చెందింది. (కంచి ఏకాంబరేశ్వరుడు పృఎథ్వీలిం గము, శ్రీరంగం వద్ద జంబుకేశ్వరుడు జలలిం గము, అరుణాచలంలో తేజోలింగము, చిదం బరంలో ఆకాశలింగము). స్వామి వాయుతత్వ రూపానికి నిదర్శనంగా గర్భగుడిలోని కుడివైపున ఉన్న రెండు దీపాలు ఎప్పుడూ చలిస్తూ ఉంటా యని చెబుతారు. రాహు కేతు క్షేత్రమని ప్రసిద్ధి పొందింది. పుత్ర శోకానికి గురైన వశిష్ఠ మహర్షికి పరమేశ్వరుడు పంచ ముఖ నాగలింగేశ్వరునిగా దర్శన మిచ్చాడట. ఈ నాగరూపమునే బ్రహ్మ దేవుడు కూడా అర్చిం చాడట. ఈ నాగరూపం కారణంగా ఈ క్షేత్రానికి రాహు కేతు క్షేత్రము అని పేరు వచ్చింది. సర్ప దోషము, రాహు కేతు గ్రహ దోషాలనుండి నివారణ కోసం ఈ స్వామిని పూజిస్తారు.

మహిళా కోడ్ కేర్ సెంటరును ప్రారంభించేందుకు సన్నాహాలు : సబ్ కలెక్టర్ మౌర్య

టౌన్ పోలీస్‌స్టేషన్లో శానిటైజర్ ఛానల్‌ను ప్రారంభించిన ఏఎస్పి తుహిన్ సిన్హా

టౌన్ పోలీస్ స్టేషన్లో శానిటైజర్ ఛానల్ ప్రారంభిస్తున్న ఏఎస్పి తుహిన్ సిన్హా

నర్సీపట్నం : మహిళా కోడ్ కేర్ సెంటర్ ను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నాము అని నర్సీపట్నం సబ్ కలెక్టర్ ఎన్. మౌర్య విలేకరులకు తెలిపారు .మంగళవారం ఏరియా ఆసుపత్రిలో సందర్శన అనంతరం విజయభాను ప్రతినిదితో మాట్లాడారు.ఏరియా ఆస్పత్రిలో సౌకర్యాలు సేవలు బాగున్నాయని, సంతృప్తి వ్యక్తిత్వం చేశారు అనంతరం మహిళా కోవిడ్ కేర్ సెంటర్ ఏర్పాటు భవనాలను పరిశీలించారు. ముందుగా, స్థానిక వ్యాపారి వెలగా నారాయణరావు తమ కుమారుడు ఎన్ఆర్ఐ వాసవి క్లబ్ ద్వారా వెలగా సుధీర్ పుట్టినరోజు సందర్భంగా స్థానిక టౌన్ పోలీస్ స్టేషన్ లోనూ, ఏరియా ఆస్పత్రిలో నూ 2 శానిటేషన్ ఛానళ్లను ఏర్పాటు చేశారు. ఏరియా ఆస్పత్రిలో సబ్ కలెక్టర్ మౌర్య దీన్ని ప్రారంభించారు. టౌన్ పోలీస్ స్టేషన్ లో ఏఎస్పి తుహిన్ సిన్హా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ విలేకరులతో మాట్లాడుతూ... ప్రజలందరూ నిబంధనలు పాటిస్తూ మాస్కు ధరించాలి అని శానిటైజర్లు వాడాలని కోరారు. ఇంకా దాతలు ముందుకు వచ్చి వీలైనన్ని కోవిడ్ నిర్మూలన చర్యలకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో ఏరియా ఆస్పత్రి సూపర్డెంట్ డాక్టర్ నీలవేణి హెడ్ నర్స్ పద్మావతి, మెయిన్ డ్రగ్ స్టోర్ సునంద ,టౌన్ సిఐ స్వామి నాయుడు, రూరల్ సిఐ అప్పలనాయుడు, ఎస్ ఐ లు తదితరులు పాల్గొన్నారు.

ఏరియా ఆస్పత్రిలో విలేకరులతో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ ఎన్.మౌర్య

శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారికి సువర్ణ పుష్పములతో అష్టదళ పద్మారాధన ప్రత్యేక పూజ

విశాఖపట్నం : కోవిడ్-19 లాక్ డౌన్ కారణంగా శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానంలో తేది: 18-08-2020 మంగళవారం స్వర్ణ పుష్పార్చన (అష్టదళ పద్మారాధన) 108 స్వర్ణపుష్పాలతో ప్రత్యేక పూజ ఉదయం . 7.00 గం..ల నుండి 8.00 గం..ల వరకు నిర్వహించబడును. ఈ పూజ యొక్క రుసుము రూ. 1116/-,ఆసక్తి గల భక్తులు ఈ క్రింది తెలిపిన అకౌంటు నెంబర్లకు ఆన్ లైన్ పే మెంటు చేసి ఈ క్రింది పేర్కొన్న నెంబర్లకు ట్రాన్సాక్షన్ వివరములు, పేరు, గోత్రము తెలిపిన యెడల వారి పేరున పూజ జరిపించబడును.

ఫోన్ నెం/వాట్స్ ఏప్ నెంబర్లు: 955078133. 6302260299. 9291284550 లేదా Email ID: endow-eokanaka@gov.in ద్వారా తెలియ జేయవలెను. బ్యాంకునెం. 06081 00110 06691, ఆంధ్రాబ్యాంకు, కొత్త రోడ్, ఐఎఫ్ఎస్సి కోడ్ ఎఎన్‌డిబి 0000608.

విశాఖ పశ్చిమ నియోజకవర్గం 89, 90, 91, 92 వార్డులలో అనారోగ్యానికి గురైన పలువురు బాధితుల కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి 13 లక్షల 50 వేలు రూపాయలు చెక్కులను కార్పొరేటర్ అభ్యర్థి చుక్క ప్రసాద్ రెడ్డి మరియు బెహరా భాస్కరరావు, వార్డు అధ్యక్షులు, పార్టీ నాయకులు మరియు మళ్ళ యూత్ సభ్యులతో కలిసి అందజేసిన మాజీ ఎమ్మెల్యే విశాఖ పశ్చిమ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌డాక్టర్ విజయ ప్రసాద్ మళ్ళ.

మానికిరెడ్డికి పురస్కారం



కాకినాడ : మానికిరెడ్డి హెల్త్ కేర్ ఫౌండేషన్‌కు గౌరవ పురస్కారం లభించింది.ఫౌండేషన్ చేస్తున్న సేవలను ప్రభుత్వం గుర్తించి 74వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అందించిన పురస్కారంను చైర్మన్ డా.మానికిరెడ్డి సత్యనారాయణ అందుకున్నారు.జిల్లా జాయింట్ కలెక్టర్ డా.లక్ష్మీషా సోమవారం పురస్కారం అందించారు. ఈసందర్భంగా జాయింట్ కలెక్టర్‌షా మాట్లాడుతూ డా.మానికిరెడ్డి వివిధ సామాజిక సేవలతోబాటు విరివిగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి సామాన్యులకు సైతం ఉచిత వైద్యాన్ని అందిస్తున్నారని కొనియాడారు.కోవిడ్ పై ప్రజలను చైతన్య వంతులను చేయడంలో స్వచ్ఛంద సంస్థలు పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు.ఈసందర్భంగా అవార్డు గ్రహీత డా.మానికిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలకు ప్రభుత్వం తన సహకారాన్ని అందించాలని కోరారు.అవార్డు అందించిన ప్రభుత్వ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.డా.మానికిరెడ్డికి పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

వెస్ట్ ఏసిపి కార్యాలయం మార్పు...

కంచరపాలెం : వెస్ట్ సబ్ డివిజన్ ఏసిపి కార్యాలయం మరో భవనంలోకి మార్పు చేసినట్లు వెస్ట్ సబ్ డివిజన్ ఏసిపి జి.స్వరూపా రాణి తెలిపారు.

ఈ మేరకు ఆర్అండ్‌బి కూడలి వుడా కోలని వద్ద వుండే కార్యలయాన్ని అదే కూడలి ఆర్‌టిఓ కార్యాలయం సమీపంలో ఒక భవనం లోకి మార్చడం జరిగిందని వెల్లడించారు. ఫిర్యాదుదారులు విషయన్ని గుర్తించాలని సూచించారు.

వినాయక చవితిని ఇంట్లోనే చేసుకోవాలి

కొయ్యూరు సిఐ వెంకటరమణ

కొయ్యూరు : వినాయక చవితి సందర్భంగా ప్రజలు, భక్తులు ఎవరి ఇంట్లో వారు పండుగ చేసుకోవాలని కొయ్యూరు సిఐ వెంకటరమణ సూచించారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాల్లో విగ్రహాలు పెట్టి పండుగ చేయడం నిషేధ మన్నారు. కరోనా కష్టకాలంలో ప్రజలు శ్రేయస్సు దృష్ట్యా ఉన్నతాధికారులు తెలియ జేయడం జరిగిందన్నారు. ప్రజాశ్రేయస్సే ముఖ్యమని, దీన్ని ప్రజలందరూ అర్థం చేసుకొని పాటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

వర్షాల హెచ్చరికలతో అప్రమత్తం

విజయనగరం : బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో జిల్లాలో కొన్ని చోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. కలెక్టరేట్‌తోపాటు, ఆర్డీవో, తహసీల్దారు కార్యాలయాల్లో కంట్రోల్‌రూంలు ఏర్పాటు చేసింది.

పలు గ్రామాల్లో ఈ పంట నమోదు కార్యక్రమం

గొలుగొండ : మంగళవారం గొలుగొండ మండలం పాత కేడిపేట, కొంగసింగి, నాగాపురం గ్రామాల్లో ఈ పంట నమోదు కార్యక్రమం చేపట్టారు. ప్రతీ ఒక్క రైతు ఈ పంట నమోదు చేయించు కోవాలని సూచించారు. ఈ కార్య క్రమంలో ఆర్ఐ కొండబాబు, వీఆర్వో దొరబాబు, వైసీపీ నాయ కులు చిటికెల బుల్లిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పంట నమోదు చేస్తున్న దృశ్యం

ఉత్తరాంధ్ర ప్రజల జీవితాలతో ఆడుకుంటూ..

విశాఖపై బాబు విషం చిమ్ముతున్నాడు

- చరిత్రలో నిలిచిపోయే విధంగా సంక్షేమానికి జగన్ పెద్దపీట వేశారు..
- పరిపాలన వికేంద్రీకరణ జరిగితేనే మూడు ప్రాంతాల అభివృద్ధి సాధ్యం
- అన్ని వ్యవస్థలను దగా చేసిన వాడు చంద్రబాబు
- రాష్ట్రంలో తెలుగుదేశం కోమాలో ఉంది..
- ఫోన్ ట్యాపింగ్ అంటూ చంద్రబాబు అర్థం పర్థంలేని ఆరోపణలు

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ

విశాఖపట్నం : కరోనా విపత్కర పరిస్థితుల్లో.. ఒక బాధ్యతాయుతమైన ముఖ్యమంత్రిగా శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి . రాష్ట్రంలో ఏ ఒక్కరూ ఇబ్బంది పడకూడదు, ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందాలి అనే మంచి మనసుతో, గతంలో ఎన్నడూ కనీవినీ ఎరుగని రీతిలో అద్భుతమైన కార్యక్రమాలను రూపకల్పన చేసి అమలు చేస్తున్నారు.

- ఎన్నికల ముందు ఏదైతే మాట చెప్పారో ఆ మాట ప్రకారం తూ.చ. తప్పకుండా ఈ ప్రభుత్వానికి ఐదు సంవత్సరాలపాటు సమయం ఉన్నా.. చరిత్రలో నిలిచిపోయే విధంగా కేవలం ఏడాది కాలంలోనే ఇచ్చిన హామీలను 90శాతం మేర అమలు చేసి, సంక్షేమానికి పెద్ద పీట వేస్తుంటే యావత్ భారతదేశంలోని సీనియర్ రాజకీయ నాయకులు, మేధావులు ఆశ్చర్యపోతున్నారు. సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ.. ఒక్క సంక్షేమ రంగానికే గడచిన 14 నెలల కాలంలో రూ. 59,425 కోట్లు ఖర్చుపెట్టడం జరిగింది. - బడ్జెట్ లో పెట్టిన దానికంటే అదనంగా సంక్షేమానికి ఖర్చు చేయడం జరిగింది. ఆర్థిక పరిస్థితులు బాగోలేకపోయినా, గత ప్రభుత్వం అప్పులు మీద వేసి వెళ్ళినా.. సంక్షేమానికి చేసే ఖర్చులో జగన్ మోహన్ రెడ్డిగారు ఎక్కడా వెన్ను చూపలేదు. వెనుకడుగు వేయలేదు. ఎన్నో సంక్షేమ పథకాలు.. వైయస్ఆర్ వాహన మిత్ర, అగ్రిగోల్డ్ బాధితులను ఆదుకోవడం, వైయస్ఆర్ రైతు భరోసా, మత్స్యకార భరోసా, అమ్మ ఒడి, జగనన్న వసతి దీవెన ద్వారా కోట్లు ఖర్చుపెడుతున్న విధానం, జగనన్న విద్యాదీవెన ద్వారా పేద విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్, కాపు నేస్తం, జగనన్న చేదోడు, సున్నా వడ్డీకే డ్వాక్రా రుణాలు ఇస్తున్న కార్యక్రమం, వైయస్ఆర్ చేయూత ద్వారా 45 ఏళ్ళు దాటిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అక్కచెల్లెమ్మలకు రూ.18,750 నేరుగా వారి ఖాతాలోకి జమ చేయడం, పరిపాలన వికేంద్రీకరణ, ఒకటో తారీఖు తెల్లవారు జామున ఐదు గంటలకే తలుపు తట్టి వైయస్ఆర్ పెన్షన్ కానుకను నెల జీతం మాదిరిగా రూ. 2250 అందిస్తున్న తీరు.. ఇలా ప్రతీ పథకం ఏదో రూపంలో రాష్ట్రంలోని అన్ని వర్గాలకు చేరుతుంది. అందుకే ప్రజలందరూ జగన్ మోహన్ రెడ్డి పరిపాలనకు నీరాజనాలు పడుతున్నారు. వాలంటీర్, గ్రామ సచివాలయ వ్యవస్థ నెలకొల్పి వ్యవస్థల్లోని అవస్థలన్నీ పోవాలని, అవినీతిలేని ఒక మంచి వ్యవస్థను ఏర్పాటు చేసే నిర్మాణాత్మకమైన కార్యక్రమంలో భాగంగా గౌరవ ముఖ్యమంత్రిగారు శ్రీకారం చుట్టారు.

- ఉదాహరణకు అమ్మ ఒడి ద్వారా రూ. 15వేలు అమ్మల ఖాతాలోకి నేరుగా జమ చేయడం జరిగింది. అలాకాకుండా గతంలో మాదిరిగా రాజకీయ నాయకుల ద్వారా కానీ, జన్మభూమి కమిటీలు ద్వారాగానీ పంపిణీ చేసి ఉంటే రెండు వేలో, మూడు వేలో కైంకర్యం అయిపోయి, మధ్యలో వారికి తాంబూళంలాగా మారిపోయేవి. - అమ్మఒడి.. ఒక చదువుల బడి.. అమ్మ ఒడి పథకానికి రూపకల్పన చేసిన జగన్ మోహన్ రెడ్డిగారికి పేద ప్రజలు తమ గుండెల్లో గుడి కట్టుకున్నారు..

- ఇలా నేరుగా ప్రజల ఖాతాల్లోకి జమ చేయడం లేదా నేరుగా వారి చేతికే పెన్షన్ ఇవ్వడం ద్వారా టెన్షన్ పోయింది. తద్వారా రూపాయి అవినీతికి కూడా చోటులేకుండా పోయింది.

గత చంద్రబాబు ప్రభుత్వ హయాంలో స్కీమ్ లు అన్నీ స్కామ్ లు చేసేవారు.. కానీ ఈ ప్రభుత్వంలో స్కామ్ లకు ఆస్కారం లేకుండా పరిపాలన చేస్తున్న గౌరవ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గారికి ప్రజలందరూ బ్రహ్మరథం పట్టి, నీరాజనాలు పడుతుంటే చూసి ఓర్వలేక జూమ్ చంద్రబాబు బురద జల్లే కార్యక్రమం చేస్తున్నారు .

ఈరోజు ఇన్ని వేల కోట్ల సంక్షేమ కార్యక్రమాలు, ప్రజలకు ఏ ఆపద వచ్చినా నేనున్నాను.. అనే భరోసా ఇస్తున్న ముఖ్యమత్రి జగన్ మోహన్ రెడ్డిగారి పాలన చూసిన తర్వాత.. చంద్రబాబు, ఆయన కొడుకు హైదరాబాద్ లో కూర్చుని ఇంట్లో సైక్లింగ్ చేసుకుంటున్నారు. జూమ్ బాబు చంద్రబాబు.. హైద్రాబాద్ నుంచి ఒక్కో కుట్రను వదలడం, వ్యవస్థలను భ్రష్టు పట్టిస్తున్నారని, న్యాయ వ్యవస్థపై దాడి చేస్తున్నారని, ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నారని..ఇలా రోజుకో కుట్ర సిద్ధాంతాన్ని తెరపైకి తెచ్చి అర్థంపర్థంలేని ఆరోపణలు చేస్తున్నారు. జడ్జీలపై, న్యాయవ్యవస్థపై నిఘాపెట్టామని మాట్లాడుతున్నారు చంద్రబాబు. అన్ని వ్యవస్థలను దగా చేసిన వాడు చంద్రబాబు. - ప్రజలు బాగుంటే.. ప్రజలకు ఎప్పుడూ అందని సంక్షేమ ఫలాలు అందుతుంటే.. పేదలు బాగుపడుతుంటే.. చంద్రబాబుకు ఎందుకు అంత పగ, కుళ్లు... ?

- నూటికి నూరుపాళ్లు ఆంధ్రప్రదేశ్ లో ప్రతిపక్షం శూన్యంగా మారింది.

- గత ప్రభుత్వ విధానాల వల్ల ఉత్తరాంధ్రకు అన్యాయం జరిగింది, వెనుకబడి ఉన్నాం, నిర్లక్ష్యానికి గురి అయ్యాము, ఉత్తరాంధ్రకు న్యాయం చేయాల్సిన అవసరం ఉందని నమ్మి ఈరోజు పరిపాలనా వికేంద్రీకరణలో భాగంగా ఈ ప్రాంతాన్ని అభివద్ధి చేస్తున్నాం.

ఎందుకు ఉత్తరాంధ్ర అంటే అంత మంట చంద్రబాబూ..

- ఇక్కడున్న మీ తెలుగుదేశం నాయకుల చేత సన్నాయి నొక్కులు నొక్కిస్తూ.. ఒకరి చేత ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ రావడం మంచిదని, మరొకరి చేత వద్దని చెప్పిస్తావు. మరికొందరు నోరెత్తకుండా.. వారి గొంతులు నొక్కేస్తున్నావు. రాజకీయ అవసరాల కోసం మాత్రం ఉత్తరాంధ్ర ప్రజలను వాడుకుంటావు, మాతో ఆడుకుంటావు.

- విశాఖ ప్రజలు శాంతికాముకులే అని పత్రికా ముఖంగా వేడుకుంటావు.

ఈ విధంగా ఉత్తరాంధ్ర ప్రజలతో ఆడుకుంటూ, వాడుకుంటూ, వేడుకుంటూ ఈ రోజు విశాఖ పై చంద్రబాబు విషం చిమ్మే కార్యక్రమాలు చేస్తున్నాడు. 30 లక్షల మంది నిరుపేదలకు ఇళ్ల పట్టాలు ఇస్తుంటే.. నీ హయాంలో చేతకాక, పేదలకు మంచి చేయాలనే ఆలోచన చేయకపోగా నేడు ఒక బృహత్తరమైన కార్యక్రామానికి జగన్ మోహన్ రెడ్డిగారు శ్రీకారం చుడితే.. దానికీ మోకాళ్లు అడ్డుతున్నారు. - అందుకే చంద్రబాబు ఆడుతున్న డ్రామాలు ప్రజలందరికి తెలిసి.. ఆయనకు రాజకీయంగా పుట్టగతులు లేకుండా చేశారు. అందుకే రాష్ట్రంలో తెలుగుదేశం కోమాలోకి వెళ్ళిపోయింది. కేవలం 14 నెలల కాలంలో జగన్ మోహన్ రెడ్డిగారి ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం రూ. 59,425 కోట్లు ఖర్చు పెడితే, నేను(చంద్రబాబు)ఐదేళ్లలో కలిపి కేవలం రూ. 44వేల కోట్లు మాత్రమే ఖర్చుపెట్టాను అని చెప్పలేక, ఏడాదిలోనే ఇంత డబ్బు ఎలా ప్రజా సంక్షేమానికి ఖర్చు చేయగలిగారు అని మెచ్చుకొనే ధైర్యంలేక, ఓర్వలేక ఈ ప్రభుత్వంపై బురద జల్లే కార్యక్రమంలో భాగంగా న్యాయవ్యవస్థపై నిఘా అంటూ ప్రధానమంత్రికి లేఖ రాస్తారు.

- ఎన్నికల ముందు ప్రధాన మంత్రి మోడీగారి గురించి సంసారాన్ని ఈదలేరు, భార్యను ఏలుకోలేని వారు భారతదేశాన్ని ఎలా ఏలతారని మాట్లాడారు. నేను నీ కన్నా ముఖ్యమంత్రిగా సీనియర్ ని నువ్వు జూనియర్ వి, భారతదేశాన్ని భ్రష్టు పట్టిస్తున్నావు, అన్ని పార్టీలను ఏకం చేసి దించేస్తా అని మాట్లాడి.. ఈ రోజు ప్రధాని మంత్రిని పొగుడుతూ న్యాయమూర్తుల ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నారని లేఖ రాశారు. కనీస ఆధారాలు లేకుండా ఎవరైనా ప్రధానికి లేఖ రాస్తారా..

ఉత్తరాంధ్ర ప్రజలు చంద్రబాబును, తెలుగుదేశం పార్టీని ఎప్పటికీ క్షమించరు. ఎప్పుడు ఏ ఎన్నికలు వచ్చినా.. తెలుగుదేశం పార్టీని మట్టి కరిపించడానికి అస్త్రాలతో సంసిద్ధంగా ఉన్నారు. ఎందుకుంటే విశాఖలో ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ రాకుండా చంద్రబాబు చేస్తున్న మోకాళ్లు అడ్డే ప్రయత్నం అందరికి తెలుసు.

-విశాఖపై విషం చిమ్మితే మాత్రం ఊరుకునే ప్రసక్తి లేదని ఈ సందర్భంగా తెలుగుదేశం నాయకుల్ని కూడా హెచ్చరిస్తున్నాం. బాధ్యతాయుతమైన ప్రతిపక్షంగా ఉండటానికి ఇకనైనా ఆలోచన చేయండి చంద్రబాబు. రాష్ట్రంలో ప్రతిపక్షం జీరో అని బీజేపీ వారు మాట్లాడినా.. నోరెత్తే పరిస్థితి చంద్రబాబుకు లేదు. చంద్రబాబు పేమెంట్ లేని లెక్చర్ లు మాత్రం హైద్రాబాద్ నుంచి ఇస్తున్నారే కానీ.. ఒక్కటంటే ఒక్క విలువైన సలహాగానీ, సూచన గానీ ఇంతవరకూ చేసింది లేదు.

మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వారోత్సవాలు

విజయనగరం : మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వారోత్సవాలు తే15.08.2020దీ నుండి తే22.08.2020దీవరకు అఖిల భారత చిరంజీవి యువత అధ్యక్షులు ఆర్.స్వామినాయుడు పిలుపు మేరకు, జిల్లా గౌరవ అధ్యక్షులు ఒమ్మి శ్రీనుగారి సారధ్యంలో జిల్లా అధ్యక్షులు రాంకి ఆధ్వర్యములో మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వారోత్సవాలు లో భాగంగా మంగళవారం స్థానిక సిటీబస్టాండ్ వద్దనున్న కనకమహాలక్ష్మి హనుమాన్ ఆలయంలో ముందుగా చిరంజీవి గోత్ర నామాలతో పూజలు, అర్చనలు అనంతరం అన్నదాన కార్యక్రమంలు జరిగినవి.

ఈ కార్యక్రమంలో సీనియర్ అభిమానులు నానాజీ, రాజు, రంగ, చంటి, దుప్పాడ చందు, గెంజిపేట శ్రీను, వై.శ్రీను, క్రిష్ణ, గణేష్, సంతు, పైడిరాజు, బాబాశ్రీను, విజయ్‌లు పాల్గొన్నారు.

కరోనా విజృంభన మేరకు పుట్టినరోజు వేడుకులు రద్దు

వైసీపీ నాయకులు వెన్నల అప్పారావు (ఇంజినేర్)

పరవాడ : కరోనా మహమ్మారి విజృంభన మేరకు మన అందరి ఆరోగ్యం మరియు శ్రేయస్సు దృష్ట్యా పరవాడ మండలము వెన్నల పాలెం గ్రామంలో నేడు జరగబోయే వైసీపీ నాయకులు వెన్నల అప్పారావు (ఇంజినేర్) జన్మదినం సందర్భంగా కేక్ కటింగ్, ఫ్లవర్ డెకరేషన్స్ ఫ్లెక్సీలు, శాలువాలు వంటివి అర్భాటాలు లేకుండా చేయ డానికి నిర్ణయించుకున్నాను అని మంగళ వారము స్థానిక విలేకర్లకు తెలిపారు. మిత్రులు, శ్రేయోభిలాషులు, కార్యకర్తలు, యువసేన సభ్యులు అందరూ ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలియజేయాలని అయన కోరారు.

శ్రీ రామపట్నంలో

ఆంజనేయస్వామి ఆలయ 17వ వార్షికోత్సవం

అభయాంజనేయ స్వామి వారికి పూజలు నిర్వహిస్తున్న అర్చకులు వై.వెంకటరమణ మూర్తి

చోడవరం : చోడవరం పట్టణ శివారులో గల శ్రీ రామపట్నం గ్రామంలో వినాయక, షిరిడిసాయి, అభయ ఆంజనేయ స్వామి వారి 17వ వార్షికోత్సవ కార్యక్రమాన్ని మంగళవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ అర్చకులు వై.వెంకట రమణమూర్తి ఆధ్వర్యంలో దేవతా మూర్తులకు తమలపాకులు సింధూరంతో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనం తరం భక్తులకు ప్రసాదం పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పుగ్గిన బాబ్జి, స్థానిక ప్రజలతో పాటు, భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.

మండల పరిషత్ జూనియర్ అసిస్టెంట్ లక్ష్మణబాబు మృతి

సంతాపం తెలిపిన మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది

అనంతగిరి : మండల పరిషత్ అభివృద్ధి కార్యాల యంలో జూనియర్ అసి స్టెంట్ గా విధులు నిర్వ హిస్తున్న లక్ష్మణ బాబు (35) టైఫాయిడ్ జ్వరంతో మంగళవారం తెల్లవారు జామున శృంగవరపుకోట ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మరణించారు. ఇతనికి భార్య ఇద్దరు పిల్లలు కలరు. ఇతని స్వస్థలం పెద బయలు మండలం. ఇతని మృతికి మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది ఎంపీడీవో నగేష్, ఈఓ పిఆర్‌డి, మల్లేశ్వర రావు, సీనియర్ అసి స్టెంట్ మధు సూదన్, మండలంలో గల అన్ని పంచాయతీ కార్యదర్శులు సంతాపం ప్రకటించారు.

నేడు పలు ప్రాంతాల్లో

విద్యుత్‌కు అంతరాయం

పరవాడ సెక్షన్ ఏఇ శేషసాయి వెల్లడి

పరవాడ : పరవాడ ప్రాంత విద్యుత్ వినియోగదారులకు బుధవారం పరవాడ సబ్‌స్టేషన్‌లో గల అచ్చుతాపురం ఫీడర్ యొక్క లింభోమార్చుట కొరకు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు పరవాడ సబ్స్టేషన్ పరిధిలో గల గ్రామాలకు మరియు వాడచీపురుపల్లి సబ్స్టేషన్ పరిధిలో గల గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపి వేయడం జరుగుచున్నది అని అర్ ఇసియస్ సెక్షన్ ఏఇ శేషసాయి మంగవారము ఒక ప్రకటనలో తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు అందరూ గమనించాలని ఈ సందర్భంగా అయన కోరారు.

కరోనా పరీక్షల ఫలితాలు వచ్చేంత వరకు ఎవ్వరినీ కలవవద్దు

విజయనగరం జిల్లా ఎస్పీ బి.రాజకుమారి, ఐ.పి.ఎస్

విజయనగరం : కరోనా వైరస్ విస్తృతంగా వ్యాపిస్తున్న దృష్ట్యా ప్రజలు అప్ర మత్తంగా వ్యవహరించాలని, కరోనా నియంత్రణకు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని విజయనగరం జిల్లా ఎస్పీ బి.రాజకుమారి మంగళవారం అన్నారు. విజయనగరం 2వ పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో దాసన్నపేట వద్ద నిర్వహించిన అవగాహన సదస్సులో విజయనగరం జిల్లా ఎస్పీ బి.రాజకుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ బి. రాజకుమారి మాట్లాడుతూ కరోనా నిర్ధారణ కొరకు చేయించుకున్న కోవిడ్ 19 పరీక్ష ఫలితాలు తెలిసేంతవరకు గృహ నిర్భందంలోనే ఉండాలని జిల్లా ఎస్పీ అన్నారు. కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయితే ఆందోళన చెందవద్దన్నారు. గతంలో మీరు ఏమైనా తీవ్రమైన వ్యాధులతో అనగా హృద్రోగం, కిడ్నీ, సుగర్, బిపి వంటి వ్యాధులతో బాధపడుతున్నట్లయితే వెంటనే కోవిడ్ ఆసుపత్రిలో చేరాలన్నారు. అలా కాకుండా, మీరు సంపూర్ణ ఆరోగ్య వంతులుగా ఉండి కోవిడ్ పాజిటివ్‌గా నిర్ధారణ అయితే మీరు హోం ఐసోలేషనులో ఉండి, డాక్టరు లేదా ఆరోగ్య కార్యకర్త సలహా మేరకు చికిత్స పొందవచ్చునన్నారు. తీవ్రమైన జ్వరం, జలుబు వంటి కరోనా లక్షణాలు ఉన్నట్లయితే కోవిడ్ 19 నిర్ధారణ పరీక్షచేయించుకోవాలని, పరీక్ష ఫలితాలు వచ్చేందుకు మూడు రోజుల సమయం పడుతున్నందున ఇతర కుటుంబ సభ్యులతోకలవకుండా స్వచ్ఛందంగా గృహ నిర్భందంలోనే ఉండాలన్నారు. ఇతరులకు ఆరు అడుగుల దూరం పాటించాలని, తప్పనిసరిగా ఫేస్ షీల్డు ధరించాలన్నారు. నోరు, ముక్కు పూర్తిగా మూసివేసినట్లుగా మాస్క్‌ను ధరించాలన్నారు. ప్రతీ రోజూ రెండుసార్లు ఆవిరి పట్టాలని, చేతులను తరుచూ సానిటైజరు లేదా సబ్బుతో శుభ్రం చేసుకోవాలన్నారు. అదే విధంగా రోజుకు రెండుసార్లు బెటాడిన్ ద్రావణంతో నోటిని పుక్కిళ్ళించడం, గార్గిలింగు చేయడం చేయాలన్నారు. ఇలా చేయడం వలన కోవిడ్ 19 వైరస్ మన దరికి చేరదన్న విషయాన్ని ప్రజలకు అవగాహన కల్పించాల్సిందిగా పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. పట్టణ శివార్లలోని అపార్టుమెంట్లు, గ్రూపు హౌస్‌లను లక్ష్యంగా చేసుకొని ప్రజలకు కరోనా జాగ్రత్తలు గురించి అవగాహన కల్పించాల్సిందిగా పోలీసు అధికారులను, కరోనా అవగాహన బృందాలను జిల్లా ఎస్పీ బి.రాజకుమారి ఆదేశించారు. ఈ అవగాహన కార్యక్రమంలో సిఐ డి. శ్రీహరిరాజు, కరోనా అవగాహన బృందాలు, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎల్‌జి యాజమాన్యమే ప్రమాదానికి బాధ్యత వహించాలి

- ప్రభుత్వ, ప్రైవేట్ పరిశ్రమలపైనా ప్రభుత్వాల పర్యవేక్షణ ఉండాలి - ఎల్‌జిని మా గ్రామాల నుంచి తరలించాలి: ఎల్‌జి బాధితులు

బాధితుల తరపున సిఐటియూ పోరాటం కొనసాగిస్తుంది : ...సిహెచ్ నరసింగరావు

విశాఖపట్నం : ఈ ఏడాది మే 7న ఎల్‌జి పాలిమర్స్ నుంచి స్టైరీన్ విషవాయువు లీకైన ఘటనలో 15 మంది మృత్యువాత పడి 580 మందికి పైగా క్షతగాత్రులైన దుర్ఘటనకు యాజమాన్యమే పూర్తి బాధ్యత వహించాలని, ఆ కంపెనీపై ప్రభుత్వం చర్య తీసుకుని అక్కడ నుంచి కంపెనీని వేరొక చోటకి బదలాయించాలని పలువురు వక్తలు ఉద్ఘాటించారు. ఎల్‌జి పరిశ్రమ ఘటన పూర్వాపరాలపై పర్యావరణం, భద్రతపై ఈ తరహా ఘటనలు పునరావృత్తం కాకుండా ప్రభుత్వాల విధానంలో మార్పుల రావాల్సి ఉందని ఎఎన్ఆర్ఓఇవి స్వచ్ఛంద సంస్థ మంగళవారం నిర్వహించిన వెబినార్ సిరీస్ 2లో సిఐటియూ భాగస్వామ్య మైంది. ఈ సందర్భంగా పర్యావరణ నిపుణులు డొమ్యాంగ్ పేక్, శ్వేతానారాయణ్, ఆధిత్యమాధవ్, సిహెచ్ నరసింగరావు సంయుక్తంగా మాట్లాడారు. శ్వేత నారాయణ్ మాట్లాడుతూ ప్రభుత్వాల విధానాల వల్లనే ఈ ప్రమాదాలు జరుగుతున్నాయని, సరైన తనిఖీలు లేకపోవడం, సెల్ఫ్ సర్టిఫికేషన్‌జీవోలతో పారిశ్రామిక భద్రతకు పెనుముప్పుగా మారాయని ఆమె ఎద్దేవా చేశారు. ఇలాంటి కంపెనీలు జనావాసాల నుంచి బదలాయించాలని ఆమె గట్టిగా చెబుతూ చెన్నయ్‌లో అమెరికన్ కంపెనీ మెర్క్యూరీని కోడైకెనల్‌కి ఇలాగే తరలించారని ఉటంకించారు. అయితే గ్లాస్ కంపెనీగా రిజిస్ట్రేషన్ చేయించుకుని మెర్క్యూరీ ప్లాంట్‌ను 2001 సంవత్సరం నుంచి నడిపారంటూ ఉటంకించారు. అలాగే చెన్నయ్‌లో స్టెరిలైట్ కంపెనీకి సంబంధించి తాజాగా తమిళనాడు హై కోర్టు ఇచ్చిన తీర్పు మూసెయ్యాలని ఇవ్వడం ఆహ్వానించదగినదని అన్నారు.. 2018 సంవత్సరంలో స్టెరిలైట్ ప్రమాదకర కంపెనీపై ప్రజలు పోరాడారని ఆమె గుర్తుచేశారు. రసాయన, ప్రమాదకర పరిశ్రమలను నడిపే యాజమాన్యాలు పారదర్శకంగా వ్యవహరించకపోవడం దేశంలో ఒక ఒరవడిగా ఉందని, ప్రభుత్వాల విధానాల్లో వచ్చిన మార్పులే కారణమని విమర్శించారు. పర్యావరణ చట్టాలను మార్చాలని కేంద్ర ప్రభుత్వం తాజాగా చూడడాన్ని ఆమె తప్పుపట్టారు.

ముగ్ధ మనోహరం.. బహుమంచి 'చిత్రాలు'

- ఎన్నోన్నో వర్ణాలు... ప్రకృతి అందాలు - స్మార్ట్ ఫోన్ పుణ్యాన క్షణాల్లో ఫోటోలు

- నేడు ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

పాము మెలికలు తిరిగేలా ఎదిగిన బ్రహ్మ జెముడు చెట్టు

సాగర తీరాన్ని తలపిస్తున్న రైవాడ లో బోటు షికారు

రైవాడ జలాశయం ముఖచిత్రం

నీలాకాశంలో వెండి మబ్బుల తలుక్కులు...

దేవరాపల్లి : ఆధునిక స్పీడ్ యుగంలో స్మార్ట్ ఫోన్ ల పుణ్యాన ప్రతి ఒక్కరూ క్షణాల్లో ఫోటోలు తీసేస్తున్నారు. ఎడాపెడా సెల్ఫీలు దిగి సోషల్ మీడియాలో వెనువెంటనే పోస్ట్ చేసేస్తున్నారు గాని, ఇదివరకటి కాలంలో ఫోటో తీయడం పెద్ద తతంగంగా ఉండేది. కెమెరాలో ఫిల్మ్ లోడ్ చేసి, ఫోటోలు తీశాక, డార్క్ రూమ్ లో జాగ్రత్తగా ఆ రీలును డవలప్ చేసి, ప్రింట్లు తీయాల్సి వచ్చేది. ఎంత అర్జెంట్ ఫొటోలకైనా గంటల తరబడి నిరీక్షణ తప్పేది కాదు. ఒకనాటి కాలంలోనైతే కెమెరా ఎదుట నిలబడి ఫోటోలు తీసుకున్నాక, అవీ ఎలా ఉన్నాయో కళ్లారా చేసుకొనేందుకు రోజులు తరబడి కళ్ళు కాయలు కాసేలా ఎదురుచూడాల్సి వచ్చేది. అలాంటి రోజుల్లో ఫొటోగ్రాఫర్లంటే జనాల్లో విపరీతమైన క్రేజుండేది. ఫోటో స్టూడియోల వ్యాపారం మూడు రీళ్లు ఆరు ప్రింట్లుగా వర్ధిల్లేది. ప్రస్తుతం 'స్మార్ట్, జమానాలో ఆ ట్రెండ్ కొంత మారిన, ఫొటోగ్రఫీకి ఆదరణ తగ్గలేదు. సునిశితమైన దృష్టి గల ఫొటోగ్రాఫర్లకు గిరాకీ కూడా తగ్గలేదు. చరిత్రగతిలో కీలకమైన ఘట్టాలను పదిలపరచడంలో విశేషమైన పాత్ర పోషించిన సాంకేతిక కళ ఫోటోగ్రఫీ ''నేడు ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం'' సందర్భంగా విజయభాను ప్రత్యేక కథనం. ఆధునిక ఫొటోగ్రఫీకి మూలాలు దాదాపు రెండు శతాబ్దల కిందటే ఏర్పడ్డాయి. తొలిసారిగా 1816లో ఒక లోహఫలకంపై ఫోటో గ్రాఫిక్ చిత్రాన్ని విజయవంతంగా ముద్రించారు ఫ్రేంచి ఆవిష్కర్త జోసఫ్ నైసెఫోరే నిప్సే, ఈ విజయంతో అతడు ఫొటోగ్రఫీకి ఆద్యుడిగా చరిత్ర సృష్టించారు. తరువాత రకరకాల ప్రయత్నాలు చేసి, 1830 నాటికీ తొలి పో ర్టబుల్ కెమెరా అబ్బస్క్యూరా ను రూపొందించారు. దాని తర్వాత మరో ఫ్రెంచ్ శాస్త్రవేత్త లూయి డాగ్వేరి కెమెరా ఫిల్మ్ కి పూర్వ రూపమైన, డాగుఏరియోటైప్ కు రూప కల్పన చేశాడు. అయితే ఇవన్నీ బాగా సంపన్నులకే అందుబాటులో ఉండేవి. అప్పట్లో ఫోటో దిగడం సామాన్యులకు అందుబాటులో లేని లగ్జరీ ! తర్వాత ఫోటోగ్రఫీ అనతికాలంలోనే జనబాహుళ్యానికి చేరువైంది. ఈ డబ్బా కెమెరాలు చాలా కాలమే రాజ్యమేలాయి. రెండో ప్రపంచ యుద్ధం నాటికీ 35 ఎం ఎం ఫిల్మ్ రీళ్లు అందుబాటులోకి వచ్చాక, కెమెరా పరిమాణం కూడా చేతిలో ఇమిడే స్థాయికి చేరుకుంది. ఈ ప్రక్రియ మరింత చౌకగా మారడంతో కెమెరాలు సామాన్యుల చేతుల్లోకి రావడం మొదలైంది. అనతికాలంలో స్మార్ట్ ఫోన్లు హవా కొనసాగుతుంది.

టి.చందు (ఫోటోగ్రాఫర్)

ఫోటో స్టూడియో ద్వారానే ఉపాధి :-

దేవరాపల్లిలో ఫోటోస్టూడియో పెట్టి జీవిస్తున్నాను. ఫోటోగ్రాఫర్ గా అందరికి సుపరిసుతుడినే, ఫోటోగ్రఫీ నే ఉపాధిగా మార్చుకొని పని చేస్తున్నాను. - టి. చందు. ఫోటోగ్రాఫర్ , దేవరాపల్లి

వేలూరి వెంకటరమణ (ఫోటోగ్రాఫర్)

ఫోటోగ్రఫీనే వృత్తిగా మార్చుకున్న :-

నా చిన్న నాటి నుంచి ఫోటోగ్రఫీని వృత్తిపరంగా మార్చుకున్నాను. 35ఎం ఎం రీళ్లు నుంచి నేటి స్మార్ట్ కార్డుతో ఫోటోలు తీస్తున్నాను. దీనినే అలవాటుగా మార్చుకొని పూర్తి స్థాయి వృత్తిగా పని చేస్తున్నాను.

- వేలూరి వెంకటరమణ, ఫోటోగ్రాఫర్, దేవరాపల్లి.

కుంచెతో వేసిన చిత్రాలు కావివీ.. కెమెరా అబ్బుత చిత్రాలు

వర్ణ రంజితం -ఎర్రబడిన ఆకాశం..



విద్యుత్ మెరుపు కాదు... పిడుగుల మెరుపు..

వరద ప్రాంతాల్లో పర్యటించిన డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్, అధికారులు

తూర్పుగోదావరి జిల్లా: ముమ్మిడి వరం మండలం అయినాపురం గ్రామంలో ముంపుకు గురైన వ్యవసాయ పొలాలను పరిశీలించి, అక్కడి ఉన్న రైతులతో మాట్లాడిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, రెవెన్యూ, రిజిస్ట్రేషన్ స్టాంపుల మరియు జిల్లా ఇంఛార్జి మంత్రివర్యులు గౌరవ ధర్మాన కృష్ణదాస్, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి పినిపే విశ్వరూప్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ. అయినా పురం గ్రామంలో వరద కారణంగా నష్టపోయిన బాధితులకు గ్రామ సచివాలయం-1 వద్ద నిత్యావసర వస్తువులు అందించిన ఇన్చార్జ్ మంత్రి వర్యులు. ఎంతటి విపత్కర పరిస్థితి ఎదురైనా ఎదుర్కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సిద్ధంగా ఉంది మంత్రి విశ్వరూప్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జగన్మోహన్రెడ్డి ఆదేశాల మేరకు జిల్లాలో వరద కారణంగా ముంపుకు గురైన ప్రాంతాలను ఇన్చార్జ్ మంత్రి ధర్మాన కృష్ణరాజు,చెల్లుబోయిన, విశ్వరూప్ లు..ఈ పర్యటనలో అమలాపురం పార్లమెంట్ సభ్యురాలు చింతా అనురాధ,శాసనసభ్యులు పొన్నాడ వెంకట సతీష్ , మాల కార్పొరేషన్ చైర్మన్ పి అమ్మాజీ, సబ్ కలెక్టర్ కౌశిక్ ఆర్డిఓ వసంతరాయుడు తదితరులు పాల్గొన్నారు.

2006లోనే రిటైర్మెంట్ ప్రకటించి షాకిచ్చాడు : లక్ష్మణ్

ఇంటర్నెట్‌డెస్క్: కెప్టెన్ కూల్‌గా పేరుతెచ్చుకున్న మహేంద్రసింగ్ ధోనీ అంతే కూల్‌గా రిటైర్మెంట్ ప్రకటించి క్రికెట్ ప్రపంచాన్ని ఆశ్చర్యానికి గురిచేశాడు. ఈ సందర్భంగా ప్రతీఒక్కరూ అతడు టీమ్‌ఇండియాకు చేసిన సేవల్ని, సాధించిన విజయాల్ని మాట్లాడు తున్నారు. అయితే, తాను ఆడే రోజుల్లో మహీలోని మరో కోణాన్ని చూశానని చెప్పాడు హైదరాబాద్ సొగసరి బ్యాట్స్‌మన్ వీవీఎస్ లక్ష్మణ్. మాజీ సారథి రిటైర్మెంట్ అనంతరం స్టార్‌స్పోర్ట్స్ 'క్రికెట్ కనెక్టెడ్' కార్యక్రమంలో ఇర్ఫాన్ పఠాన్‌తో మాట్లాడుతూ రెండు ఆసక్తికర విషయాలు వెల్లడించాడు. ధోనీ చేసిన ఆ రెండు విశేషాలు తానెప్పటికీ మర్చిపోలేనని గుర్తుచేసుకున్నాడు. ధోనీ 2006లో పాకిస్థాన్‌పై తొలి టెస్టు సెంచరీ చేసినప్పుడు తన రిటైర్మెంట్‌పై ఓ కీలక వ్యాఖ్య చేశాడని, దాంతో అందరినీ నివ్వెరపరిచాడని లక్ష్మణ్ పేర్కొన్నాడు. "పాక్ పర్యటన సందర్భంగా ఫైసలాబాద్‌లో జరిగిన రెండో టెస్టులో మహీ ఈ ఫార్మాట్‌లో తొలి శతకం బాదాడు. తర్వాత డ్రెస్సింగ్ రూమ్‌కి వచ్చి గట్టిగా ఇలా అరిచాడు. 'నేనిప్పుడు రిటైర్మెంట్ ప్రకటిస్తున్నా. ఎంఎస్ ధోనీ అనే నేను టెస్టుల్లో శతకం బాదాను. టెస్టు క్రికెట్‌లో ఇంతకుమించి నాకేం వద్దు' అని చెప్పాడు. మేమంతా ఒక్కసారిగా అలా చూస్తుండి పోయాం" అని వీవీఎస్ వివరించాడు. అలాగే మరోసారి టీమ్‌ఇండియా సారథిగా ఉన్నప్పుడూ జట్టు మొత్తాన్ని అయోమయానికి గురిచేశాడని చెప్పాడు.

2008లో నాగ్‌పూర్‌లో టెస్టు మ్యాచ్ ఆడేటప్పుడు ఒక రోజు మైదానం నుంచి హోటల్ వరకు బస్సును నడిపాడని చెప్పాడు. డ్రైవర్‌ను వెనక్కి వెళ్లమని చెప్పి అందరినీ తీసుకొని హోటల్ వరకు తీసుకెళ్లాడని వివరించాడు. ధోనీ అంటే అంతగా కలిసిపోతాడని, బయట జీవితాన్ని సరదాగా గడుపుతాడని పేర్కొన్నాడు.

ఆన్‌లైను తరగతులకు హాజరయ్యే విద్యార్థులపై ప్రత్యక్ష పర్యవేక్షణ అవసరం

- విజయనగరం జిల్లా ఎస్పీ బి.రాజకుమారి, ఐపిఎస్.,



విజయనగరం : రాష్ట్ర పోలీసుశాఖ, సిఐడి విభాగం మరియు సైబరు పీస్ ఫౌండేషను సంయుక్తంగా నిర్వహిస్తున్న 'ఈ రక్షాబంధన్ 4ఎస్' కార్యక్రమంలో భాగంగా సోమవారం ప్రముఖ సైబరు నిపుణుల సహకారంతో 'బోధన సమయంలో ఆన్‌లైను రక్షణ' అన్న అంశంపై వెబినార్‌ను నిర్వహించి, రాష్ట్ర ప్రజలకు, మహిళలు, విద్యార్థులకు, ఉపాధ్యా యులకు మరియు సీనియర్ సిటిజన్స్‌కు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ బి.రాజకుమారి మాట్లాడుతూ లాక్‌డౌన్ సమయంలో పాఠశాల యాజమాన్యాలు విద్యార్థులకు ఆన్‌లైను తరగతులు నిర్వహిస్తు న్నందున ఉపాధ్యా యులు, విద్యార్థుల తల్లిదండ్రులు తప్పనిసరిగా సైబరు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఆన్‌లైనులో చెబుతున్న తరగతులను విద్యార్థులు వింటున్నారా, లేదా వేరెవరితోనో చాటింగు చేస్తూ, సమయాన్ని వృధా చేస్తున్నారా అన్న విషయాలను పరిశీలించేందుకు విద్యార్థులపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ప్రత్యక్షపర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు సైబరు అవగాహన లేనట్లయితే విద్యార్థులు ప్రక్క దారి పట్టి, క్రమశిక్షణ తప్పే అవకాశం ఉంటుం దన్నారు. ఇందుకు గాను పాఠశాల యాజ మాన్యాలు ఆన్‌లైను తరగతులు నిర్వహించే టప్పుడు విద్యార్థులు క్రమశిక్షణతో వ్యవహరించే విధంగా ప్రతిజ్ఞ చేయించడం, క్రమశిక్షణతో వ్యవహరించనట్లయితే విద్యార్థుల భవిష్యత్తు ఏవిధంగా నాశనమయ్యేది, చెడు వ్యసనాలకు ఏవిధంగా ఆకర్షితులయ్యేది, వాటి వలన జరిగే పర్యవసానాలను వివరించి, వారిని సన్మార్గంలో పెట్టాలన్నారు. సోషల్ మీడియాలో వ్యక్తిగత ఫోటోలను, వివరాలను నమోదు చేయడం వలన జరిగే అనర్థాలను వివరించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు, వారి తల్లిదండ్రులపైనే ఉందన్నారు. విద్యార్థులకు ఆన్‌లైను తరగతులను నిర్వహించేందుకు ఉపయోగించే జూమ్, గూగుల్‌మీట్ సెట్టింగ్సులో కొన్ని మార్పులు చేసుకోవడం వలన సురక్షితంగా వాటిని వినియో గించే వెసులుబాటు ఉంటుం దన్నారు. ఆన్‌లైను తరగతులు నిర్వహించే ఉపా ధ్యాయు లపై కామెంట్స్ చేయడం, తరగతులు జరగకుండా ఇబ్బందులకు గురి చేయడం వంటివి నిరోధించ వచ్చునని విజయనగరం జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రజలకు సైబరు అవగాహన కల్పించేందుకు సైబరు నిపుణులు సాయి సతీష్, డా. బిస్వజిత్ సాహా, సైబరు పీస్ ఫౌండేషను సభ్యులు ఐఎల్ నరసింహారావు, సిఐడి అదనపు డిజి శ్రీ పివి సునీల్ కుమార్‌లు పాల్గొని ప్రజలకు, మహిళలు, విద్యార్థులు, బాలలకు సైబరు నేరాల నియంత్రనకు అవగాహన కల్పించినట్లుగా బి.రాజకుమారి తెలిపారు.

ఓ ముఖ్యమైన వ్యక్తిని క్షమిస్తా : ట్రంప్

హైదరాబాద్: ఓ అతి ముఖ్యమైన వ్యక్తిని క్షమించనున్నట్లు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తెలిపారు. అయితే ఆ జాబితాలో వికీలీక్స్ వ్యవస్థాపకుడు ఎడ్వర్డ్ స్నోడెన్ కానీ, మాజీ జాతీయ భద్రతా సలహాదారు మైఖేల్ ఫ్లిన్ కానీ లేరన్నారు. ఎయిర్ ఫోర్స్ వన్‌లో రిపోర్టర్లతో మాట్లాడిన ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. అయితే ఎవర్ని క్షమిస్తున్నారన్న విషయాన్ని వెల్లడించేందుకు మాత్రం ట్రంప్ నిరాకరించారు. వాస్తవానికి స్నోడెన్‌ను క్షమించనున్నట్లు ట్రంప్ తెలిపారు. 2013లో ఎడ్వర్డ్ స్నోడెన్ అమెరికా ఎన్ఎస్ఏకు చెందిన రహస్య పత్రాలను పలు వార్తా సంస్థలకు లీక్ చేశారు. రష్యా అంబాసిడర్‌తో మాట్లాడిన ఫ్లిన్.. ఇప్పటికే రెండు సార్లు తన తప్పును అంగీకరించాడు. అయితే ట్రంప్ ఎవరికి క్షమాభిక్ష పెడుతారో ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

ఓవైపు కరోనా మరోవైపు స్వైన్ ఫ్లూ.. వణికిస్తున్న వైరల్ వ్యాధులు



న్యూఢిల్లీ: దేశంలో వైరల్ వ్యాధులు విజృంభిస్తున్నాయి. ఒకవైపు కరోనా మరోవైపు స్వైన్ ఫ్లూ వణికిస్తున్నాయి. ఈ ఏడాది ఆరంభం నుంచి జూలై నెలాఖరు వరకు దేశంలో 2,721 స్వైన్ ఫ్లూ కేసులు నమోదు కాగా ఈ వ్యాధివల్ల 44 మంది మరణించారు. జాతీయ రోగ నియంత్రణ కేంద్రం (ఎన్సీడీసీ) గణాంకాల ప్రకారం అత్యధికంగా స్వైన్ ఫ్లూ కేసులు నమోదైన రాష్ట్రాల టాప్ లిస్ట్‌లో కర్ణాటక (458), తెలంగాణ (443), ఢిల్లీ (412), తమిళనాడు (253), ఉత్తరప్రదేశ్ (252) ఉన్నాయి.

శ్వాసకోశ సంబంధ వ్యాధి అయిన స్వైన్ ఫ్లూ తొలుత పందుల నుంచి మనుషులకు వ్యాపించగా, ప్రస్తుతం దగ్గు, చీదడం ద్వారా మనుషుల నుంచి మనుషులకు వ్యాపిస్తున్నట్లు వైద్యనిపుణులు చెబుతున్నారు. సాధారణ ఫ్లూ లక్షణాలైన జ్వరం, దగ్గు, గొంతులో మంట, ఒళ్లు నొప్పులు, చలి వంటివి స్వైన్ ఫ్లూలో కూడా ఉంటాయని పేర్కొన్నారు. వృద్ధులు, గర్భిణీ మహిళలు, ఐదు ఏండ్లలోపు పిల్లలు, ఇతర రోగాలున్నవారు స్వైన్ ఫ్లూ బారినపడే అవకాశం ఎక్కువగా ఉంటుందని చెప్పారు.

మరోవైపు కరోనా, స్వైన్ ఫ్లూ లక్షణాలు చాలా వరకు ఒకే విధంగా ఉండటంతో ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాలని వైద్యనిపుణులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో కరోనా పరీక్షలతో పాటు స్వైన్ ఫ్లూ రోగ నిర్ధారణ పరీక్షలు కూడా నిర్వహించాలని సూచిస్తున్నారు. శ్వాస సంబంధ రోగాలున్న వారు ముందు జాగ్రత్తగా ఇన్ఫ్లుఎంజా టీకా వేయించుకోవాలని సూచిస్తున్నారు. అలాగే కరోనా నియంత్రణ నిబంధనలైన చేతులు శు భ్రం చేసుకోవడం, ముఖానికి మాస్కు ధరించడం, భౌతిక దూరం పాటించడం ఎంతో మేలని చెబుతున్నారు. దేశంలో కరోనా కేసుల సంఖ్య 26 లక్షలు, మరణాల సంఖ్య 50 వేలు దాటాయి.

ప్లాస్మా దానానికి భయపడొద్దు : రాజమౌళి

హైదరాబాద్ : ప్లాస్మా దానంపై సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ దర్శకుడు రాజమౌళి, సంగీత దర్శకుడు కీరవాణి, సైబరాబాద్ కమిషనర్ సజ్జనార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజమౌళి మాట్లాడుతూ... ప్లాస్మా దానం చేసేందుకు ఎవరూ భయపడొద్దని సూచించారు. సకాలంలో కరోనాను గుర్తిస్తే ఎలాంటి ఇబ్బందులు ఉండవన్నారు. కరోనా విషయంలో ఎవరూ నిర్లక్ష్యం చేయొద్దని కోరారు. పౌష్టికాహారం తీసుకుంటూ.. వైద్యులు సూచించిన విధంగా జాగ్రత్తలు తీసుకుంటే కరోనాను జయించవచ్చన్నారు. కీరవాణి మాట్లాడుతూ.. ప్లాస్మా దానంపై అపో హలు, అనుమానాలు పెట్టుకోవద్దన్నారు. కొవిడ్ నుంచి కోలుకున్న వారు ప్లాస్మాదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్లాస్మా అనేది ప్రాణాలు కాపాడే సంజీవినితో సమానమన్నారు. తమ కుటుంబం, సిబ్బంది ప్లాస్మా దానం చేయడానికి సిద్ధంగా ఉన్నట్టు చెప్పారు. సీపీ సజ్జనార్ మాట్లాడుతూ...కరోనా బాధితులపై వివక్ష చూపొద్దని, వారే రేపటి ప్రాణదాతలని పేర్కొన్నారు. ప్లాస్మా దానం చేసేందుకు కరోనా నుంచి కోలుకున్న వారు ముందుకు రావాలని కోరారు. ప్లాస్మా దానంపై అవగాహన కల్పిస్తూ లఘుచిత్రం, సంగీత దర్శకుడు కీరవాణి రూపొందించిన పాటను విడుదల చేశారు. ఈ సందర్భంగా రాజమౌళి, కీరవాణిని సీపీ సజ్జనార్ సత్కరించారు.

ఉపాధి కూలీల పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలి

- వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్

దేవరాపల్లి : జిల్లాలో పెండింగ్ లో ఉన్న 18 కోట్ల 74 లక్షల 88వేల 888 రూపాయలు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం బకాయిలను వెంటనే చెల్లించాలని జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి. వెంకన్న డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, జిల్లాలో కరోనా వైరస్ కారణంగా కూలీలు వలసలు వెళ్ళలేక గ్రామాల్లో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.ఇటువంటి విపత్కర సమయంలో ప్రభుత్వం కూలీలకు సకాలంలో బిల్లులు చెల్లించకపోతే వారు ఎలా జీవనం గడుపుతారని ప్రభుత్వ వైఖరిపై మండిపడ్డారు. ఈ ప్రభుత్వానికి కాంట్రాక్టర్లు ఉద్యోగులు పై ఉన్న ప్రేమ రోజు కూలీలపై చూపితే వారి కుటుంబాలు రోడ్డున పడకుండా కాపాడవచ్చని ఆయన అన్నారు. ఏది ఏమైనప్పటికీ ఉపాధి హామీ పథకం బకాయిలు వెంటనే చెల్లించి ఉంటే ప్రజా ఉద్యమం తప్పదని హెచ్చరించారు.

సీఎం జగన్‌ను కలిసిన కాణిపాకం ఆలయ అర్చకులు

అర్చకులు తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం సీఎం జగన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. వినాయకచవితి పురస్కరించుకొని కాణిపాకంలో నిర్వహించనున్న బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని సీఎం జగన్‌కు ఆహ్వానపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అర్చకులు జగన్‌కు ఆశీర్వచనం అందించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పెద్దిరెడ్డి, ఎమ్మెల్యేలు ఎంఎస్ బాబు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్కే మీనా ను సత్కరించిన కె.కె.రాజు

విశాఖసిటీ : విశాఖ నగర పోలీస్ కమిషనర్ గా పనిచేసి బదిలీ పై వెళ్లుచున్న సీపీ ఆర్కే మీనా ను విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు కలిసి ఆయన విశాఖ నగర కమిషనర్ గా చేసిన సేవ లను అభినందించారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు.

జిల్లా అధికారులతో డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ భేటీ

అమలాపురం : తూర్పుగోదావరి జిల్లాలో ప్రస్తుత వరద పరిస్థితి, తీసుకుంటున్న సహాయక చర్యలపై గౌరవ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్ మంత్రులు సిహెచ్ వేణు గోపాల్ కృష్ణ, పిసినే విశ్వరూప్ లతో కలసి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఎం.పి. చింతా అనురాధ, ఎమ్మెల్యేలు వెంకట్ సతీష్, చిర్ల జగ్గి రెడ్డి, సబ్ కలెక్టర్ కౌబక్, ఆర్.డి.ఓ. వసంత రాయుడు, తదితర అధికారులు పాల్గొన్నారు.

రూ.346 కోట్ల ఎస్‌సిఎ నిధులకు ప్రతిపాదనలు

మారుమూల ప్రాంతాలకు రోడ్లు, తాగునీటి పథకాలకు ఉపయోగం

ఇంతకు ముందు నిధులతో రోడ్లు, విద్య, వైద్యానికి ఖర్చు

గతంలో మంజూరు చేసిన రూ.58.33 కోట్లు నూరు శాతం ఖర్చు

ప్రాజెక్టు అధికారి వెంకటేశ్వర్ సలిజామల

విశాఖపట్నం : 2020-21 ఆర్థిక సంవత్సరానికి రూ.346 కోట్లు ప్రతిపాదనలు పంపించామన్నారు. మారుమూల ప్రాంతాలకు రవాణా సౌకర్యం, విద్య, వైద్య ఆరోగ్యం, తదితర రంగాలలో మౌలిక వసతుల కల్పన కు సదరు నిధులను ఖర్చు చేస్తామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ.58 కోట్ల 33 లక్షల ఎస్.సి.ఎ. నిధులతో పాడేరు ఐటిడిఎ పరిధిలోని మారుమూల ప్రాతాల అభివృద్ధి పథకాలు పూర్తి చేశామని ప్రాజెక్టు అధికారి ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం విశాఖపట్నం నుండి వీడియోకాన్ఫరెన్స్ లో ఆయన పాల్గొన్నారు. ఢిల్లీ నుండి హోం మంత్రిత్వ శాఖ ఎల్.డబ్ల్యు ఈ . డైరక్టర్ యోగేంద్ర మోహన్ దీక్షిత్ నిర్వహించిన ఈ వీడియో కాన్ఫరెన్స్ లో దేశంలోని వివిధరాష్ట్రాల్లో గిరిజన ప్రాంతలలో ఎస్.సి.ఎ. నిధుల ఖర్చుపై సమీక్షించారు. ప్రాజెక్ట్ అధికారి మాట్లాడుతూ విశాఖ జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో రహదారి సౌకర్యాలకు అధిక ప్రాధాన్యం ఇచ్చామని తెలిపారు. గత మూడు ఆర్థిక సంవత్సరాలలో మొత్తంరూ.58 కోట్ల 33 లక్షలు మంజూరు చేయగా నిధులు పూర్తిగా ఖర్చు చేశామన్నారు. అంగన్ వాడి భవనా లు, రోడ్లు, బ్రిడ్జిలు, సంతలకు షెడ్లు నిర్మిం చామన్నారు. 2017-18 సం. లోరూ.5 కోట్లుతో 9 పనులు, 2018-19 సం.లోరూ.33 కోట్ల 33 కోట్లుతో 139 పనులు 2019- 20 సం.లోరూ.20 కోట్లతో 48 పనులు చేపట్టి పూర్తి చేశామన్నారు. వాటికి యు.సి.లు కూడా పంపించా మన్నారు. నూరు శాతం నిధులను సకాలంలో ఖర్చు చేసినందుకు డైరక్టరు ప్రాజెక్టు అధికారిని అభినందిం చారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం నుండి ప్రాజెక్టు అధికారితో పాటు ముఖ్య ప్రణాళికాధికారి, ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ కెఎస్ఎన్ కుమార్ పాల్గొన్నారు.

నూతనంగా విశాఖ సిటీ పోలీస్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన మనీష్ కుమార్ సిన్హా ను విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ, ప్రముఖ ఆడిటర్ జీవీలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

విశాఖ ఋషికొండ బీచ్ లో తుఫాన్ కారణంగా

అలల ఉధృతికి ఒడ్డుకు కొట్టుకొచ్చిన చేపలు

విశాఖపట్నం : ఋషికొండ, ఆగస్టు18, తీర ప్రాంతంలో ఉన్న అనూహ్య పరిస్థితులు , వాతావరణ మార్పులు రీత్యా మత్స సంపదకు భారీగా గండం ఏర్పడింది.దేశంలో మిగిలిన రాష్ట్రాలు, మన రాష్ట్రంలో ఉన్న సముద్రంలో తుఫాను ఏర్పడడంతో ఋషికొండ తీరానికి నేడు మరణించినవి కొన్ని, కొన ఊపిరితో కొన్ని చేపలు కొట్టుకు వచ్చాయి.

దాంతో సముద్ర తీరంలో మత్స్యకారులు వీటిని చూసి తమ సంచుల్లో నింపుకున్నారు . సముద్రంలో తుఫాను ప్రభావంతో ఏర్పడిన వివిధ రకాలుగా ఉండే కలుషిత నీరు వల్ల కావచ్చు లేదా ఏదైనా రసాయన పక్రియ మూలంగా నీటిలోని మార్పులు వలన చేపలు చాలావరకు చనిపోయి ఉండవచ్చని మత్స్యకార అధికారులు చెబుతున్నారు. ఈ రుషికొండ తీరానికి చేపలు కొట్టుకు రావడంతో తీర ప్రాంతంలో భారీగా జనాలు చేరి ఈ చేపలు పట్టే పనిలో పడ్డారు.

'దొంగే దొంగని అరిచినట్టు లేదూ..'

ఎంపీ విజయసాయిరెడ్డి

అమరావతి: ప్రతిపక్షనేత చంద్రబాబుపై ఎంపీ విజయసాయిరెడ్డి వ్యంగ్యా స్త్రాలు సంధించారు. 'మన వాళ్లు బ్రీఫుడు మీ' అన్న వాయిస్ మీదేనని పసిపిల్ల లూ గుర్తుపట్టారు. నా ఫోన్ ట్యాప్ చేసే అధికారం ఎవరిచ్చారని మీడియా ఇంటర్వ్యూల్లో గద్దించిన సంగతి ఎవరూ మరిచి పోలేదంటూ'' ట్విట్టర్ వేదికగా చంద్రబాబుకు చురకలు అంటించారు.''ఇజ్రాయిల్ ట్యాపింగ్ మిషన్ల కోసం కింద మీదా పడ్డట్టు వికీలీక్స్ బయట పెట్టింది. దొంగే దొంగని అరిచినట్టు లేదూ?'' అంటూ ఎంపీ విజయసాయిరెడ్డి ఎద్దేవా చేశారు. మరో ట్వీట్‌లో 'బాబు నాయుడు..ప్రధానిని, ఆయన కుటుంబాన్ని తిట్టిన నోటితోనే ఆయన నాయకత్వాన్ని పొగిడారు. సీబీఐ, ఈడీ, ఐటీ, ఎన్ఐఏ ఏపీలోకి రావటానికి వీల్లేదన్న నోటితోనే కేంద్ర ప్రభుత్వ విచారణ కావాలంటున్నారు. ఇంకా ఇలాంటి చిత్ర విచిత్రాలు, విడ్డూరాలు ఎన్ని చూడాలో మరి.' అని మండిపడ్డారు.

'అక్టోబర్ 2న వాలంటీర్లకు చప్పట్లతో అభినందనలు'

మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

విజయవాడ : అక్టోబర్ 2న రాష్ట్రంలోని వాలంటీర్లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తామని పంచాయతీరాజ్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలందరూ చప్పట్లతో వాలంటీర్లకు అభినందనలు తెలపాలని పిలుపునిచ్చారు. మంత్రి మాట్లాడుతూ.. ఏడాదిలో వాలంటీర్, సచివాలయ వ్యవస్థతో అనేక మార్పులు తెచ్చామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకొచ్చిన ఈ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచిందని కీర్తించారు. చంద్రబాబు తమపై ఎన్ని విమర్శలు చేసినా కానీ తాము పనిచేసి చూపించామని స్పష్టం చేశారు. గ్రామసచివాలయాలు, వాలంటీర్లు కోసం ఐఏఎస్‌ల శిక్షణ సిలబస్‌లో పాఠంగా చెప్తున్నారని మంత్రి పేర్కొన్నారు. కరోనా సమయంలో వాలంటీర్లు చాలా కీలకంగా పనిచేశారని, మన వాలంటీర్ వ్యవస్థను కేంద్ర కేబినెట్ సెక్రటరీ అభినందించారని తెలిపారు. గ్రామ సచివాలయాల ద్వారా 546 సేవలు, వాలంటీర్ల ద్వారా ప్రస్తుతం 35 సేవలు అందిస్తున్నామని పేర్కొన్నారు. పరిపాలనా వికేంద్రీకరణను గ్రామస్థాయి నుంచి చేసి చూపిస్తున్నామని, సీఎం జగన్ ఈరోజు ఈ వ్యవస్థ వలన దేశానికే ఆదర్శంగా నిలిచారని ప్రశంసించారు.

టీమ్ ఇండియా పరుగుల వీరుడు

రోహిత్‌శర్మ మరో ఘనత

ప్రతిష్ఠాత్మక రాజీవ్ ఖేల్‌రత్న పురస్కారానికి ఎంపికైన నాలుగో క్రికెటర్‌గా రికార్డు

దిల్లీ : టీమ్‌ఇండియా పరుగులు వీరుడు రోహిత్‌శర్మ మరో ఘనత సాధించాడు. ప్రతిష్ఠాత్మక రాజీవ్ ఖేల్‌రత్న పురస్కారానికి ఎంపికైన నాలుగో క్రికెటర్‌గా రికార్డు సృష్టించాడు. మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్, హాకీ దిగ్గజం సర్దార్ సింగ్‌తో కూడిన 12 మంది సభ్యుల బృందం హిట్‌మ్యాన్ సహా మరో ముగ్గురి పేర్లను ఖేల్‌రత్నకు ప్రతిపాదించింది. రెజ్లర్ వినేశ్ ఫొగాట్, టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి మనికా బాత్రా, దివ్యాంగ హైజంపర్ మరియప్పన్ తంగవేలు పేర్లను కమిటీ ప్రభుత్వానికి సిఫార్సుచేసింది.

కమిటీ ఇలా నలుగురు పేర్లను ప్రతిపాదించడం ఇది రెండోసారి. 2016లో పీవీ సింధు (బ్యాడ్మింటన్), దీపా కర్మాకర్ (జిమ్నాస్టిక్స్), జితూరాయ్ (షూటింగ్), సాక్షి మాలిక్ (రెజ్లింగ్) సంయుక్తంగా ఖేల్‌రత్నను అందుకున్నారు. ప్రస్తుతం అంతర్జాతీయ క్రికెటర్లో హిట్‌మ్యాన్ పరుగుల వరద పారిస్తున్న సంగతి తెలిసిందే. ఐసీసీ వన్డే ప్రపంచకప్-2019లో అతడు ఏకంగా ఐదు శతకాలు బాదేసి సంగక్కర రికార్డును తుడిపేశాడు. సచిన్ తెందూల్కర్ (1998), ఎంఎస్ ధోనీ (2007), విరాట్ కోహ్లీ (2018, మీరాభాయ్ చానూతో కలిసి) తర్వాత ఖేల్‌రత్న అందుకోబోతున్నాడు.

రెజ్లింగ్‌కు పర్యాప పదంగా మారిన ఫొగాట్ కుటుంబం నుంచి వచ్చిన వినేశ్ 2018 కామన్వెల్త్, ఆసియా క్రీడల్లో స్వర్ణ పతకాలు కైవసం చేసుకుంది. 2019 ఆసియా రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్స్‌లో కాంస్యం గెలిచింది. పారా హైజంపర్ మరియప్పన్ తంగవేలు 2016 పారాలింపిక్స్‌లో స్వర్ణ పతకం ముద్దాడి దేశ కీర్తి ప్రతిష్ఠలను మరింత ఇనుమడింప జేశాడు. టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి మనికా బాత్రా 2018 క్వామన్వెల్త్ క్రీడల్లో స్వర్ణం, ఆసియా క్రీడల్లో కాంస్యం అందుకుంది.

ఫోన్ ట్యాపింగ్ అంశంపై విచారణ వాయిదా

అమరావతి : ఫోన్ ట్యాపింగ్ అంశంపై హైకోర్టులో విచారణ వాయిదా పడింది. ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించిన ఆధారాలు ఉంటే జతచేసి అఫిడవిట్ దాఖలు చేయాలని పిటిషనర్ తరపు న్యాయవాదికి ధర్మాసనం సూచించింది. ఈ అంశంపై దర్యాప్తు ఎందుకు జరపకూడదని ప్రభుత్వ తరపు న్యాయవాదిని హైకోర్టు ప్రశ్నించింది. కౌంటర్లు దాఖలు చేయాలని సర్వీస్ ప్రొవైడర్లకు నోటీసులు జారీ చేసింది. ఎల్లుండిలోగా కౌంటర్ దాఖలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హైకోర్టు ఆదేశించింది. విచారణ ఈనెల 20వ తేదీకి వాయిదా పడింది.

రాజకీయ ప్రోద్బలంతో ఆంధ్రప్రదేశ్ హైకోర్టులోని కొందరు న్యాయమూర్తుల ఫోన్ నంబర్లను ట్యాప్ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, హోం శాఖ ముఖ్య కార్యదర్శి, డీజీపీ యత్నించారన్న ఆరోపణలపై విచారణ జరిపించాలని విశాఖ జిల్లా గోపాలపట్నానికి చెందిన న్యాయవాది ఎ.నిమ్మీగ్రేస్ సోమవారం హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఇందుకోసం కేంద్ర విజిలెన్స్ కమిషనర్, సీబీఐ డైరెక్టర్ డైరెక్టర్ ద్వారా టెలికమ్యునికేషన్ నిపుణులతో తక్షణం కమిటీని ఏర్పాటు చేసేలా ఆదేశించాలని పిటిషన్‌లో కోరారు. ఙబీఐతో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేసి విచారణ చేయించాలని పిటిషనర్ అభ్యర్థించారు.

పాక్ సరిహద్దులో.. తేజస్ యుద్ధ విమానాల మోహరింపు

న్యూఢిల్లీ: దేశీయంగా తయారు చేసిన తేలికపాటి తేజస్ యుద్ధ విమానాలను పాకిస్థాన్ సరిహద్దులో భారత వాయుసేన (ఐఏఎఫ్) మోహరించింది. లడఖ్ సరిహద్దులో చైనాతో ఉద్రిక్తతల నేపథ్యంలో ఐఏఎఫ్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఎల్‌సీఏ తేజస్ యుద్ధ విమానాల 45 స్క్వాడ్రన్ దక్షిణ ఎయిర్ కమాండ్ పరిధిలోని కోయంబత్తూరు సమీపంలోని సులూరు వైమానిక స్థావరంలో ఉన్నది. కాగా, ప్రత్యేక ఆపరేషన్‌లో భాగంగా తేజస్ స్క్వాడ్రన్‌ను ఇక్కడి నుంచి పశ్చిమ సరిహద్దు వైమానిక స్థావరానికి తరలించినట్లు ఆ వర్గాలు తెలిపాయి. దేశ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈ నెల 15న ఎర్రకోట వద్ద జాతీయ జెండాను ఎగురవేసి ప్రసంగించిన ప్రధాని మోదీ స్వదేశంలో తయారైన తేజస్ యుద్ధ విమానం సత్తాను ప్రశంసించారు. ఎల్ఏసీ మార్క్1ఏ వర్షన్ యుద్ధ విమానాలు కూడా త్వరలో అందుబాటులోకి వస్తాయని చెప్పారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ★ Phone : 2564353, Fax : 0891-2569004 ★ e-mail: vijayabhanudaily@gmail.com